ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
ఏలూరు
జిల్లా వార్తలు
5
శుక్రవారం 16 ఆగస్టు 2024



పోలవరం పూర్తిచేస్తాం



జెండాకు వందనం చేస్తున్న మంత్రి కొలుసు, కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్, జేసీ ధాత్రిరెడ్డి

ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం

- సాగు, రైతు సంక్షేమమే మా లక్ష్యం.. పేదోళ్లకు అండగా ఉంటాం
- గత ఐదేళ్లల్లో విధ్వంసమైన రంగాలకు నేడు కాయకల్ప చికిత్స
- జనహితమే మా అభిమతం.. విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యం
- చారిత్రక విజయం మా బాధ్యత పెంచింది..
- సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా సూపర్-6
- సాగునీటి రంగానికి పెద్దపీట
- చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేస్తాం
- జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచే దిశగా కార్యాచరణ
- మంత్రి పార్థసారథి.. జాతీయ జెండా ఆవిష్కరణ

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

'గత ఐదేళ్లల్లో వివిధ వ్యవస్థలు విధ్వంసం అయిన నేపథ్యంలో ఇప్పుడు పటిష్టపాలన అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. సాగునీటి రంగం, రైతు సంక్షేమంకు మా తొలి ప్రాధాన్యత. తెలుగు ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేస్తాం. నిర్మాణంలో అడ్డంకులన్నింటినీ అధిగమించి, ప్రజలకు అంకితం చేస్తాం. నదుల అనుసంధానంకు దేశంలోనే కట్టుబడిన తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు. పట్టిసీమను మళ్ళీ పట్టాలెక్కించాం. కృష్ణా డెల్టాలో లక్ష ఎకరాలకు సాగునీరు తాడిపూడి నుంచి నీటి విడుదల. చింతలపూడి పథకాన్ని పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగునీరు అందిస్తాం' అని గృహ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఏలూరులోని పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్ కమాండర్ ఆర్మడ్ రిజర్వు డీఎస్పీ విజి శ్రీహరిరావు సారథ్యంలో గౌరవ వందనం అందించారు. అనంతరం మంత్రి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. 'పేదల పాలిట శాపంగా ఉన్న ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు సీఎం మొదటి సంతకం చేశారు. యువత ఉద్యోగాలకు 16,700 పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నిర్వహణకు రెండో సంతకం చేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటుపై మూడో సంతకం, నిరుపేదలకు సామాజిక పెన్షన్ మూడు వేల నుంచి నాలుగు వేలు చేస్తూ నాల్గవ సంతకం, అన్న క్యాంటీన్లు పునరుద్ధ రణకు వీలుగా ఐదవ సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సంక్షేమంపై తమకున్న ప్రాధాన్యతను తెలియపర్చారు' అన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. 'జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు వంద రోజుల్లో లక్ష్యాలు సాధించేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తాం. దేశానికే ధాన్యాగారమైన ఏలూరు జిల్లాలో 5,286 క్వింటాళ్ల వరి విత్తనాలను అందించాం. పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించడంలో రాష్ట్రంలోనే తొలి వరుసలో నిలిచాం. పంట రుణాలు కింద ఖరీఫ్ రబీ సీజన్‌లో రూ.7,943 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు ఖరీఫ్‌లో రూ.2,284 కోట్లు రుణాలుగా ఇచ్చాం. జిల్లాలో 50,964 మంది కౌలు రైతులకు సాగుదారు హక్కు పత్రాలు ఇచ్చాం. పీఎం కిసాన్ కింద లక్షా 30 వేల 360 మంది రైతులకు రూ.26 కోట్ల సాయం అందిస్తాం. రానున్న ఖరీఫ్ సీజన్ నుంచి ధాన్యాన్ని సేకరించి 48 గంటల్లోగానే వారి ఖాతాల్లో సొమ్ము జమ చేస్తాం. వ్యవసాయానికి తొమ్మిది గంటల నాణ్యమైన ఉచిత ఇసుకను అందిస్తున్నాం. రానున్న వంద రోజుల వ్యవధిలో ఉద్యాన వన పంటల విస్తరణకు కార్యాచరణ. ప్రతి నియోజకవర్గంలో రెండు చంద్రన్న సంచార పశు సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. పశు కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ కోసం ఇప్పటివరకు మూడువేల మంది పశుపోషకుల నుంచి దరఖాస్తుల అందాయి. ఆక్వాలో మన జిల్లానే ముందు స్థానంలో ఉంది. జిల్లాలో 2 లక్షల 66 వేల 867 మందికి పెన్షన్ కింద ప్రతీ నెలా 114 కోట్ల రూపాయలు అందిస్తున్నాం. జిల్లాలో ప్రమాదకర పరిస్థితులు ఉన్నా రోడ్లన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయిస్తాం. సొంతిల్లు ప్రతీ పేదవాడి కల. గతంలో టిడ్కో గృహాలు మంజూరై నిర్మాణాలు పూర్తికాని ఆ పనులన్నింటినీ వచ్చే ఏడాది లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. జిల్లాలో అటు వ్యవసాయంతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం. మల్లవల్లి పారిశ్రామికవాడను అభివృద్ధి చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. ఈ ఆర్థిక సంవత్సరంలో 29,156 స్వయం సహాయ సంఘాలకు రూ.1828 కోట్ల రూపాయలు రుణాలుగా ఇస్తున్నాం. జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.230 కోట్లతో 133 గ్రామాలకు తాగునీటి ప్రాజెక్టు పనులు చేపడుతున్నాం. రానున్న వంద రోజుల్లో నాలుగు వేల కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు అందిస్తున్నాం. జిల్లాలో డ్రాప్ అవుట్‌లను నివారించి బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. అన్ని పాఠశాలల్లోను లక్షా 36 వేల 316 మంది విద్యార్థులకు స్కూల్ కిట్‌లు అందించాం. మెగా డిఎస్సీలో 1035 ఉపాధ్యాయ పోస్టులను గుర్తించి భర్తీకి చర్యలు చేపట్టాం. 12 కోట్ల వ్యయంతో గుండుగొలను, కైకలూరు, పెదపాడు, ముదినేపల్లిలలో సంక్షేమ హాస్టళ్ళ నిర్మాణం, 78 గిరిజన హాస్టళ్ళ మరమ్మతులకు ప్రతిపాదనలు చేశాం. రబీ సీజన్‌లో 441 కోట్లు విలువైన 2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని 17,496 మంది రైతుల నుంచి సేకరించగా ఈ బకాయిలన్నింటినీ తమ ప్రభుత్వమే చెల్లించింది. అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు ఇస్తాం. గంజాయి, డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో నియంత్రించి తీరుతాం. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించే దిశగా జిల్లాలో నాలుగు కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణం. ఎర్రకాల్వ జలాశయం, ముంజులూరు వాటర్ ఫాల్స్, జల్లేరు జలాశయం, రెడ్డికుంకాల వాటర్ ఫాల్స్, పోలవరం ప్రాజెక్టు వద్ద రూ.5.20 కోట్ల వ్యయంతో పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తాం. కొల్లేరు, గుంటుపల్లి గుహలు, గోదావరి పరీవాహక ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం.

వరదలొస్తే ఆదుకున్నాం ..

ఇటీవల గోదావరికి వచ్చిన వరదల కారణంగా ముంపు మండలాల్లోని ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సకాలంలో స్పందించి ప్రాణ, ఆస్తి నష్టాలు లేకుండా ప్రజలను అప్రమత్తం చేసింది. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి 20 రోజులపాటు బాధితులతో మమేకమై పునరావాస, సహాయక చర్యలు చేపట్టి ఆపద సమయంలో మేమున్నామనే భరోసా కల్పించారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తున్నా. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో 51 నివాస ప్రాంతాలకు చెందిన 5,816 కుటుంబాలకు కోటి 74 లక్షల 48 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాం. రాష్ట్ర మంత్రుల బృందం వరద ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు అండగా నిలిచింది. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న ఐజీ అశోక్ కుమార్, ఎస్పీ ప్రతాప కిషోర్, పోలీసులందరికీ ప్రత్యేక అభినందనలు' అంటూ పేర్కొన్నారు. తొలుత జిల్లాకు విచ్చేసిన మంత్రికి కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్, జేసీ ధాత్రిరెడ్డి పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా జడ్జి సి.పురుషోత్తమ కుమార్, డీఆర్వో పుష్పమణి, ఏఎస్పీ స్వరూప రాణి, వ్యవసాయశాఖ జేడీ హబీబ్, డీఆర్‌డీఏ పీడీ విజయ్ రాజు, ఐసీడీఎస్ పద్మావతి, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ సాల్మన్ రాజు పలుశాఖల అధి కారులు పాల్గొన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి కొలుసు పార్థసారథి



మహిళా పోలీసుల మార్చ్‌ఫాస్ట్



ఏలూరు శ్రీ శర్వాణి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శన

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ఏలూరు రూరల్/ఏలూరు క్రైం : ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 78వ స్వాతంత్ర్య వేడుకల్లో పాఠశాలల విద్యార్థులు దేశభక్తిని ప్రబోధించే రీతిలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఏలూరు శ్రీ శర్వాణి హైస్కూల్‌కు చెందిన 100 మంది విద్యార్థులు ప్రదర్శించిన అమరావతి గీతం ప్రదర్శనకు మొదటి బహుమతి, ఏలూరు చైల్డ్‌కేర్ సంస్థ చిన్నారుల ప్రదర్శనకు రెండో బహుమతి, గోపన్నపాలెంకు చెందిన వ్యాయామ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్స్, మాల్కం, కోలాటం ప్రదర్శనలకు తృతీయ బహుమతి లభించాయి. కైకలూరు జాగృతి హైస్కూల్, ఏలూరు సురేష్ చంద్ర బహుగుణ పోలీస్ హైస్కూల్, కలిదిండి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రదర్శనలకు కన్సొలేషన్ బహుమతులు లభించాయి.

భారీగా భద్రతా ఏర్పాట్లు

పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పటిష్ట పోలీసు భద్రత చర్యలు చేపట్టారు. పరేడ్ గ్రౌండ్‌ను ఈనెల 14వ తేదీ సాయంత్రం నుంచి ప్రత్యేక పోలీసు బలగాల ఆధీనంలో ఉంచారు. పోలీసు జాగిలాలతో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. పరేడ్ గ్రౌండ్‌లోకి వచ్చే ప్రతి ఒక్కరిని మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు చేశారు. ఇండోర్ స్టేడియంలోనే వాహనాలకు పార్కింగ్ చేసి రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా చేశారు. మార్చ్ ఫాస్ట్‌లో పెరేడ్ బెస్ట్ పెర్ఫార్మన్స్ ఎన్‌సీసీ మహిళా కంటింజెంట్ బృందం మొదటి బహుమతి, ఎఆర్ కంటింజెంట్ బృందం రెండవ బహుమతి, సివిల్ పోలీస్ కంటింజెంట్ బృందం మూడవ బహుమతిని పొందాయి. వీరికి రాష్ట్ర మంత్రి కొలుసు మెమెంటోలను అందజేశారు.

ఆకట్టుకున్న ప్రభుత్వ స్టాల్స్

వ్యవసాయ, ఉద్యాన, గ్రామీణాభివృద్ధి, ఐసీడీఎస్, మెప్మా, మత్స్యశాఖ, పశు, గిరిజనాభివృద్ధి సంస్థ, మైక్రో ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యాశాఖ, బ్యాంకింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో ఆయాశాఖలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని ప్రదర్శించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 3511 మహిళా గ్రూపులకు రూ.284.69 కోట్లు బ్యాంకు లింకేజి రుణాలను పంపిణీ చేశారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 19మంది దివ్యాంగులకు 8.5లక్షలతో ల్యాప్‌టాప్‌లు అందజేశారు.

స్టాల్స్‌లో ఐసీడీఎస్ ప్రథమ, విద్యాశాఖ ద్వితీయ, మత్స్యశాఖ మూడో స్థానంలో నిలవగా మంత్రి మెమోంటోలను అందజేశారు. కాగా ఆజాదీ కా అమృత్‌మహోత్సవంలో భాగంగా పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పా టు చేసిన హర్‌ఘర్ తిరంగా కాన్వాస్‌పై మంత్రి సంతకం చేశారు. ఏపీఈపీడీసీఎల్ అందుబాటులోకి తీసుకువచ్చిన మొబైల్‌యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు.

మాజీ సైనికులను సత్కరించిన మంత్రి

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలువురు మాజీ సైనికులను మంత్రి కొలుసు సత్కరించారు. 1971 ఇండియా, పాకిస్తాన్ యుద్ధంలో పాల్గొన్న ఇండియన్ నేవీకి చెందిన దేవినేని భాస్కర్‌రావు, ఆర్మీలో సిపాయిగా సేవలు అందించిన ఎ.అచ్యుతరావు, 1965-71లో జరిగిన యుద్ధాల్లో ఎయిర్‌ఫోర్సులో కార్పోరల్‌గా సేవలు అందించిన అక్కినేని సంజీవరావు, ఎయిర్‌ఫోర్సులో సార్జెంటుగా సేవలు అందించిన శ్రీధర్, ఆర్మీ సిపాయి జాన్‌సుందరం, జమ్మూ కశ్మీర్ యుద్ధంలో మరణించగా, ఆయన భార్య శాంతకుమారిలను పూలమాలలు, శాలువాతో మంత్రి సత్కరించారు. సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో 2023లో పద్మశ్రీ అవార్డు పొందిన అప్పారెడ్డి నాగేశ్వరరావును సత్కరించారు.



ఫైర్ సిబ్బంది ప్రదర్శన

అవార్డులు అందుకున్న జిల్లా అధికారులు..



ఎన్ఎస్‌కె ఖాజావలి ఆర్డీవో, ఏలూరు; కె.అద్దయ్య, ఆర్డీవో, జంగారెడ్డిగూడెం; సూర్యచంద్రరావు, ఎస్ఈబీ ఏఎస్పీ; వై.భవానీ శంకరి, నూజివీడు ఆర్డీవో; కేఎస్ఎస్ సుబ్బారావు, జడ్పీ సీఈవో; షేక్ హబీబ్ బాషా, జిల్లా వ్యవసాయ శాఖాధికారి; కె.మంజుభార్గవి, మేనేజర్, సివిల్ సప్లయిస్; ఆర్.విజయరాజు పీడీ డీఆర్‌డీఏ; బి.ప్రభాకరరావు, డిస్ట్రిక్ట్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అధికారి; ఎస్.అబ్రహం, డీఈవో; రామచంద్రరావు, డీపీఆర్వో; శ్రీనివాస్ విశ్వనాథ్, డీపీవో; బి.శ్రీనివాసరావు, డీఎస్‌డీవో; సూర్యచక్రవేణి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్; సాల్మన్‌రాజు, ఎస్ఈ, ఏపీఈపీడీసీఎల్

ఉత్తమ అధికారులు వీరే..

ఏలూరు సిటీ, ఆగస్టు 15 : ఏలూరులోని పరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర్య వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో మెరుగైన పనితీరు, ప్రతిభ కనబరిచిన 16 మంది జిల్లా అధికారులు, 242 మంది వివిధ శాఖల ఉద్యోగులకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా అధికారుల్లో డి.శ్రీలక్ష్మి (జాయింట్ కమిషనర్, కమర్షియల్ టాక్స్) మినహా మిగిలిన వారు అవార్డులు స్వీకరించారు. వీరితో పాటు ఐదుగురు పోలీస్ సిబ్బందికి పోలీస్ సేవా పతకాలను, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన స్వచ్ఛంద సంస్థ లకు చెందిన ఎనిమిది మందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

- **రెవెన్యూ, కలెక్టరేట్** : జి.శ్రీధర్, వి.సాయితేజ, ఎన్.దాని, పి.బలరామకృష్ణ, పి.మానస, పి.బాజీఖాన్, ఎం.రాజకుమార్, ఎస్.సౌమ్య, వీఎస్ ఆదిత్య, కేవీవీ విఘ్నేష్, సీహెచ్ జగన్మోహనరావు, కె.రేణుకాప్రియ, జీవీ నాగభూషణం, సయ్యద్ సజీద్, రవీంద్రకుమార్, ఎండీ షాహీలాం, పి.చందు
- **రెవెన్యూ, ఏలూరు డివిజన్**: ఎస్‌వీడీవీ ప్రసాద్, ఎస్.కిరణ్మయి, జి.కిరణ్ కుమారి, బీహెచ్‌వీ కార్తికేయ, ఆర్.కిరణ్మయి క్రిష్టియన్, ఎంవీవీఎస్ భాస్కర్, ఎస్.సింహాద్రి, జేఎన్ శేషగిరిరావు, ఎం.ప్రభాకర్, పి.మరియమ్మ. **జంగారెడ్డిగూడెం డివిజన్** : జేవీ సుబ్బారావు, పి.రమేష్‌బాబు, కె.రమేష్, ఎస్.చంద్రరావు, టి.భోగరాజు, టి.శ్రీనివాస్, కెసారథి, బీఏ రాజు, ఎం.తులసి. **నూజివీడు డివిజన్** : ఎస్‌కే షకీలున్నీసా, కె.థామస్‌కుమార్, కె.రాజేష్ కుమార్, జి.గంగరాజు, బి.ఉమాశంకర్, డి.శ్రీనివాసరావు, ఎన్.చెన్నారావు, ఎం.యశోదమ్మ, ఎన్.ప్రసాద్.
- **పోలీస్** : ఎస్.సూర్యచంద్రరావు, సీహెచ్ గోపాలస్వామి, ఎం.సాయిశివకుమార్, బి.శ్రీరామ్ ప్రసాద్, ఎం.వెంకటేశ్వరావు, డి.ఉదయ శంకరప్రసాద్, సీహెచ్‌వీ మురళీకృష్ణ, ఎల్.వీరవెంకటకిషోర్, పి.శ్రీను, ఎంవీ సుభాష్, కె.రాజారెడ్డి, పి.రమణ, కె.రామకృష్ణ, కె.స్వామి, వి.రాజేంద్రప్రసాద్, వి.చక్రవర్తి, ఎం.జయబాబు, ఎం.వినోద్‌కుమార్, వి.శ్రీనివాసరావు, ఎస్ఎస్ఎస్ పవన్‌కుమార్, కె.అశోక్‌కుమార్, కె.డానియల్, జీఎస్‌పీ భావన్‌కుమార్, బి.నరేంద్రకుమార్, పి.గంగాధరరావు, బి.రమేష్, బి.దుర్గాప్రసాద్, టి.లక్ష్మణరావు, ఎస్.శివకుమార్, జె.వీరపండు, టి.ప్రతాప్, ఎం.అజార్‌ఆలీ, ఎం.సురేష్, పి.మధుసూదనరావు, కేవీ రంగారావు. **విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్** : పి.శివరామకృష్ణ, శ్రీనివాసరావు, పి.శివకుమార్, పి.శ్రీనివాసరావు **ఎస్ఈబీ**: డి.పూర్ణచంద్రరావు, ఎంఎస్ఎన్ ప్రసాద్, షేక్ రఫీ **వయోజనవిద్యా శాఖ**: ఆర్ విజయకుమార్. **వ్యవసాయ శాఖ**: పీజీ బుజ్జిబాబు, సీహెచ్ పవన్‌కుమార్, ఎండీ రఫీ, పి.అవినాష్, టి.దుర్గాప్రసాద్, ఆర్.అజయ్‌కుమార్, వి.శ్రీనివాసరావు, కె.భరత్ **పశు సంవర్థక శాఖ** : టి.గోవిందరావు, పి.సుబ్రహ్మణ్యం, వై.శ్రీనివాస్ **ఏపీఈపీడీసీఎల్**: పి.రాధాకృష్ణ, జేపీటీ నటరాజన్, బీవీ కృష్ణరాజా, ఆర్.సూర్యనారాయణ, డీవీఎస్ఎస్ మురళీధర్ **ఆడిట్**: ఆర్.అరుణాదేవి **ఆయుష్** : పీవీవీఎస్ఎన్ చౌదరి, కేవీ బ్రహ్మానందం. **బీసీ సంక్షేమశాఖ** : ఎల్‌సోమేశ్వరరావు, నజీర్ ఆలీఖాన్. **చింతలపూడి నగర పంచాయతీ** : వై.సురేష్, బి.రూప్సీ, బి.చిలకమ్మ. **సివిల్ సప్లయీస్** : కె. స్వర్ణదుర్గ, టి.రాజారత్నకుమార్, ఎం.నాగరాజు. **కమర్షియల్ టాక్స్** : జెశ్రీనివాసరావు, ఎ.గోపికృష్ణ, వై.జయశ్రీ. **డీసీహెచ్ ఎస్**: డా. వి.రాంబాబు, డా.హఫీజాఖాన్, బేబి ఉమ **డీఈవో** : డి.రామారావు, ఐ.సుధాకరరావు. **డిసాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్**: వి.రవికుమార్, ఎ.రవికుమార్. ఎం ఎస్‌వీ ప్రసాద్, కె.సూరిబాబు. **జిల్లా జైలు**: ఎల్.వరలక్ష్మి **డీఎంహెచ్‌వో**: కె.పూర్ణచంద్రరావు, ఎస్. అల్బర్ట్, ఎంకేఎన్ గణేశ్, కె.నిఖిల్, లక్ష్మణ్‌కుమార్. జి.చంద్రిక, ఎన్.ఎలీనారాణి. **డీపీవో**: కె.సునీత, కె.శ్రీనివాస్, ఎంవీ కిషోర్, ఎం.శ్రీహరి, ఐ.గోపిగణేష్. **డ్రగ్స్ అండ్ కంట్రోల్**: జె.బాలు. **డ్వామా**: పి.శ్రీదేవి. **దేవదాయ శాఖ**: డి.శంకరరావు. **మత్స్యశాఖ**: కె. మంగారావు, ఎ.సతీష్‌కుమార్. **గ్రౌండ్ వాటర్**: కె. రామకృష్ణ **ఉద్యాన శాఖ**: పి.దీరజ్ లక్ష్మణ్, పి.ప్రణీత్‌వర్మ **హౌసింగ్**: బి.రంగారావు, జె శ్రీనివాసరావు, **ఐఅండ్‌పీఆర్**: సీహెచ్‌కె దుర్గాప్రసాద్ లింగం, ఎస్.సాగర్, కె.ధనుంజయరాజు **ఇండస్ట్రీస్**: కె.యువరామకిషోర్ **ఇరిగేషన్**: పి.కిషోర్, డి.రాజశేఖర్, ఎస్.రాము **ఐటీడీఏ**: ఎం.నాగేశ్వరరావు **కార్మిక శాఖ**: బళ్ళ రాజేష్, కె.రంగబాబు **ఎల్‌డీఎం**: ఎన్.శ్రీనివాస్, యు.శ్రీదేవి, పీఎస్ రాజ చామర్తి. **లైబ్రరీస్**: కేజే ఎస్ఎల్ కుమారి **మార్కెటింగ్**: ఏ శారదారాణి, ఎండీవీ శ్రీనివాసరావు **మార్క్‌ఫెడ్**: డి.శ్రీకాంత్ **పంచాయతీరాజ్**: టి.బాపిరెడ్డి, డి.లీలా మోహనరావు, ఎన్.అంకిరెడ్డి. **పే అండ్ అక్కౌంట్స్**: జె.స్వామి, డి.బాబూరావు **ప్లానింగ్**: ఎన్. ఇందిరా ప్రియదర్శిని, ఓ సుజాత, కె.ప్రతిమ **పొల్యూషన్ కంట్రోల్ బోర్డు**: నజీనా బేగం **ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్**: పి.సూర్యకుమారి, బి.శ్రీనివాసరావు, షేక్ అహ్మద్ బాషా **పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్**: పి.వరలక్ష్మి, కె.శ్రీనివాసరావు **ఆర్అండ్‌బీ**: ఐ.కుమార్, కేటీవీ లక్ష్మి, సీహెచ్ సంకీర్తి **ఆర్‌డబ్ల్యుఎస్ అండ్ ఎస్**: కె.నాగబాబు, ఎంవీ కృష్ణారావు **ఎస్‌డీసీపీఐపీఆర్ఎంసి**: ఎం.రంగలక్ష్మి, షేక్ షరీఫ్ **ఎస్ఈ , పీఐపీఆర్ఎంసీ**: ఎస్.కార్తీక్, పి. గోపిచంద్. **సెట్‌వెల్**: కె.జాన్ కెనడీ, పీఎస్ఎన్ సత్యనారాయణ **సోషల్ వెల్ఫేర్**: టి.ప్రతిభ జోషిబాయ్, సీహెచ్ రంగారావు, విద్యాధరరావు, బి.రమేష్ **సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్స్**: బి.రాణి, పి.అరుణ **స్పోర్ట్స్**: బి.గణేష్, జి.వెంకటశేఖర్ **ఎస్ఎస్ఏ**: పి ప్రవీణ్‌కుమార్, కె.శ్రీనివాసరావు **స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్**: ఎ.వెంకటేశ్వరరావు, జీవీఎన్ శోభన్ కుమార్, ఎం.శివకుమార్. **సబ్‌జైల్**: మజ్జి అప్పలనాయుడు **సర్వే అండ్ ల్యాండ్స్**: సీహెచ్ శ్రీనివాసరావు, వైవీ రమణ, ఎం.గంగరాజు **రవాణా**: కె.శ్రీహరి, ఎం.రాము, ఎస్‌డీ విఠల్. **ట్రెజరీ అండ్ అక్కౌంట్స్**: పి.ప్రేమావతి, ఎం.స్వరాజ్యమణి, పి.లలితకుమారి, డి.వెంకటేశ్వర్లు, యు.రాజేష్‌కుమార్. **స్త్రీ శిశు సంక్షేమ శాఖ**: ఈ.తులసి, కె.మయూరి, సీహెచ్ శ్రీరామ్ **జిల్లా సైనిక్ వెల్ఫేర్**: నవాబ్‌జాన్ సాహెబ్, జి.శ్రీధర్ **జీఎస్‌డబ్ల్యుఎస్**: జీహెచ్ఎస్‌డీ మాధురి, వాగు ప్రదీప్, కారం దుర్గారావు, ఎం. జగన్నాథరావు, ఎల్ చైతన్య, పి.గోవింద్ **జడ్పీ**: ఎస్.నిర్మలాజ్యోతి, పీవీవీ ప్రకాష్, ఎం.రాజు, బి.ప్రణవి, సీహెచ్ పద్మావతి, కేవీ ప్రసాద్, ఎస్.భవాని, జీవీవీ ఎస్ఎన్ విజయకుమార్, వీఎన్‌వీవీ సుజాత, బి.కిరణ్‌కుమార్, పి.మేరి జూలియా, ఆర్ కళ్యాణి

పోలీస్ సిబ్బందికి సేవా పతకాలు

సబ్ ఇన్‌స్పెక్టర్ ఎండీ రిజ్వాన్, పోలీస్ పీఆర్వో జి.కేశవరావు, త్రీటౌన్ ఏఎస్ఐ కె.గోవిందరాజు, పెదవేగి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పీఎస్‌వీ ప్రవీణ్, ఆర్మ్‌డ్‌రిజర్వ్‌డ్ హెడ్ కానిస్టేబుల్ కేఎస్ఎన్ మూర్తి

స్వచ్ఛంద సంస్థలకు ప్రశంసా పత్రాలు

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఏలూరు జిల్లా సభ్యుడు ఎంవీవీఎస్ నాగేశ్వరరావు, ఎంసీహెచ్‌డబ్ల్యూ ప్రిన్సిపాల్ వై.దెబరో, గుడ్‌లైఫ్ ఫౌండేషన్‌కు చెందిన టి.రాజేష్‌బాబు, రూరల్ ఇంటిగ్రేటెడ్ సోషల్ ఎడ్యూకేషన్ సొసైటీ ఎం.మాదవరెడ్డి, సోషల్ సర్వీస్ విభాగంలో మల్లిపూడి రాజు, యంగ్లో దిద్ద కె.పాల్ రమేష్‌లకు రాష్ట్ర మంత్రి కొలుసు ప్రశంసా పత్రాలను అందజేశారు. వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఆర్టీసీ పీఆర్వో నరసింహరావుకు జ్ఞాపిక బహూకరించారు.



వేడుకలను తిలకిస్తున్న స్వాతంత్ర్య సమరయోధులు, నాయకులు,అధికారులు

సూరేపల్లిలో అక్రమ మట్టి తవ్వకాలు

- వైసీపీ నాయకుడి ఆధ్వర్యంలో తవ్వకాలు
- అధికారులకు సమాచారమిచ్చిన గ్రామస్థులు
- ఎక్స్‌కవేటర్ స్వాధీనం.. రూ.15 వేలు జరిమానా

ముసునూరు, ఆగస్టు 15: మండలంలోని సూరేపల్లిలోని ఆకులరామన్న చెరువులో బుధవారం రాత్రి అక్రమంగా జరుగుతున్న మట్టి తవ్వకాలను రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. వైసీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ కొల్లి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మట్టి తవ్వకాలు చేస్తుండగా స్థానికులు తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు వీఆర్వో హరిబాబు, సిబ్బంది మట్టి తవ్వుతున్న ప్రాంతానికి వెళ్లి ఒక ఎక్స్‌కవేటర్‌ను పట్టుకుని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. కాగా గురువారం ఎక్స్‌కవేటర్‌కు రూ.15 వేలు జరిమానా విధించినట్టు తహసీల్దార్ తెలిపారు. మండలంలో మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవని, అక్రమంగా తవ్వకాలు జరిపితే భారీ జరిమానాలు విధించడంతో పాటు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.



రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న ఎక్స్‌కవేటర్

చెత్త.. ఇకపై సంపద

వైసీపీ హయాంలో నిధులు లేక నిర్వీర్యం

అక్టోబరు 2న పునః ప్రారంభానికి కూటమి ప్రభుత్వం చర్యలు



ఏలూరు రూరల్, ఆగస్టు 15 : గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూర్చడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం టీడీపీ కూటమి ప్రభుత్వం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను తిరిగి ప్రారంభించాలని భావిస్తోంది. వీటిని 2014-19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రారంభించింది. గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించేవారు. అక్కడ చెత్తతో సేంద్రియ ఎరువులను తయారు చేసి రైతులకు విక్రయించేవారు. తద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూరేలా ఈ పథకానికి రూపకల్పన చేశారు. ఈ కేంద్రాల నిర్మాణానికి లక్షలాది రూపాయలు ఉపాధి హామీ నిధులను వెచ్చించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక చెత్తసంపద కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. జిల్లాలో 547 పంచాయతీలకు గాను దాదాపు 500కు పైగా పంచాయతీల్లో సంపద తయారీ కేంద్రాలు ఉన్నాయి. గతంలో స్వచ్ఛాంధ్ర మిషన్ నుంచి జీతాలు చెల్లించేవారు. కొన్నాళ్ల తర్వాత పంచాయతీలే వారికి జీతాలు చెల్లించేలా వైసీపీ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. పంచాయతీల్లో నిధులు లేని కారణంగా హరిత రాయబారులకు జీతాలు చెల్లించలేకపోయారు. ఈ క్రమంలో సంపద కేంద్రాల నిర్వహణ, తడి పొడిచెత్త సేకరణ మరుగునపడ్డాయి. కూటమి ప్రభుత్వం సంపద కేంద్రాలను వినియోగంలోకి తెచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. అక్టోబరు 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని వీటిని పునఃప్రారంభించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన నివేదికలను మండలస్థాయి అధికారులు సిద్ధం చేసుకున్నారు. పంచాయతీల ఆధ్వర్యంలో సంపద కేంద్రాలు పనిచేస్తాయి. తడి పొడి చెత్తను వేరు చేసి వర్మి కంపోస్టు తయారుచేసి రైతులకు తక్కువ ధరకే విక్రయిస్తారు.

వైసీపీ పాలకుల నిర్లక్ష్యమే శాపం..



పంచాయతీలో గతంలో చెత్తసంపద కేంద్రం ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల మొక్కలు నాటి సుందరీకరణ చేశారు. గ్రామాల నుంచి చెత్తసేకరించి ఇక్కడ ఎరువులు తయారు చేసేవారు. రైతులకు తక్కువ ధరకు విక్రయించేవారు. వైసీపీ అధికారంలోకి రాగానే ఈ కేంద్రాలు మూలనపడ్డాయి. నిర్వహణకు నిధులు లేక వాటిని పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వాటికి పూర్వవైభవం రానుంది. ప్రభుత్వ అధికారుల సహకారంతో త్వరలో వినియోగంలోకి తెస్తాం.

- పాలడుగుల లక్ష్మణరావు, సర్పంచ్
ఉమ్మడి పశ్చిమ గోదావరి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు




టిడ్కో ఇళ్ల సముదాయాల వద్ద రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న మంత్రి నిమ్మల

టిడ్కో ఇళ్ల సముదాయాల్లో విద్యుత్ కాంతులు

పాలకొల్లు టౌన్, ఆగస్టు, 15 : టిడ్కో గృహాల సముదాయ భవనాల కాలనీలో అన్ని మౌళిక వసతులు కల్పించి ఆహ్లాదకరంగా తీర్చుదిద్దుతానని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు టిడ్కో గృహాల సముదాయ భవనాల వద్ద పురపాలక సంఘం నిధులు రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ లైట్లను బుధవారం రాత్రి మంత్రి ప్రారంభించారు. కాలనీలోని మహిళలు పెద్దఎత్తున వచ్చి మంత్రి రామానాయుడు మీద పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. కాలనీ వాసులతో మాట్లాడుతూ భవిష్యత్తులో ఈప్రాంత వాసులు మెయిన్‌రోడ్డుకు వెళ్లేలా శాశ్వత పరిష్కారంగా నరసాపుర ప్రధాన కాల్వపై ఫుట్‌పాత్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ బి.విజయసారధి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పెచ్చెట్టి బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ధి, జక్కంపూడి కుమార్, ధనాన్ని సూర్యప్రకాష్, పొట్నూరి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు ..అండగా ఉంటాం

తల్లిదండ్రులను కోల్పోయిన బాలికకు ఎమ్మెల్యే తొలి జీతం సాయం



బాలికకు ఆర్థిక సాయం అందిస్తున్న బొలిశెట్టి కుటుంబ సభ్యులు

తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 15: తల్లిదండ్రులను కోల్పోయానని అధైర్య పడొద్దంటూ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఇటీవల టిడ్కో ఇళ్ల వద్ద అగ్ని ప్రమాదంలో తల్లి దండ్రులను కోల్పోయిన బాలికకు భరోసా ఇచ్చారు. తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక నీలిమకు ఎమ్మెల్యే తన తొలి నెల జీతం రూ.లక్ష కుటుంబ సభ్యులతో కలిసి ఆ బాలికకు అందించారు. జన సైనికులు కూడా బాధితులకు సాయం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సతీమణి అనురాధ, కుమారుడు రాజేష్‌లు బాలికకు ధైర్యం చెప్పారు. బాలిక ఆరోగ్య పరిస్థితులను ఆసుపత్రి వైద్యులతో చర్చించి వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు.



ఉండిలో కలిదిండి జన్మభూమి పార్కును ప్రారంభిస్తున్న కలెక్టరు నాగరాణి, ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు మంతెన రామరాజు

నందనవనంగా ఉండి జన్మభూమి పార్కు

ఉండి, ఆగస్టు 15: ఉండిలో నిరుపయోగంగా వున్న కలిదిండి జన్మభూమి పార్కును అందమైన ఉద్యానవనంగా తీర్చిదిద్దారు. గురువారం ఉండి ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణరాజు, టీడీపీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, కలెక్టర్ నాగరాణిలు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉండి పార్కు ఆక్రమణల నుంచి తొలగించి ఉద్యానవనంగా తీర్చిదిద్దామన్నారు. పార్కులో సెమీ ఇండోర్ సెటిల్ కోర్టు, క్రికెట్, ఫౌంటేన్, పిల్లలకు ఆటపరికరాలు, వాకింగ్ ట్రాక్,వృద్ధులకు విశ్రాంతి భవనం వంటివి నిర్మించినట్లు తెలిపారు. మంతెన రామరాజు, దాతలు అందిస్తున్న సహకారం మరువరానిదన్నారు.

ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతిగా గోపాల్



తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 15: పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్న గూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయ ఏడవ ఉపకులపతిగా డాక్టర్ కురుబా గోపాల్ నియమితులయ్యారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఉపకులపతిగా పనిచేసిన జానకిరామ్ ఎంపిక చెల్లదంటూ హైకోర్టు తీర్పు మేరకు రెండు నెలలుగా వర్సిటీకి ఉపకులపతి నియామకం అనివార్యం కావడంతో గోపాల్‌ను నియమించారు. అనంతరాజులపేట ఉద్యాన కళాశాలలో అసోసియేట్ డీన్‌గా పనిచేస్తున్న ఆయన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌గా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా పనిచేశారు. ప్లాంట్ పేథాలజీ విభాగంలో ప్రధాన శాస్త్రవేత్తగా, చీనీ నిమ్మ పంటలపై పరిశోధనలు చేసి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విశ్వవిద్యాలయ అధికారులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు.

సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు రద్దు

నరసాపురం, ఆగస్టు 15; ప్రయాణికుల రద్దీని పరిగణలోకి తీసుకొని ఆది, సోమవారాల్లో నరసాపురం- సికింద్రాబాద్‌ల మధ్య నడుపుతున్న ప్రత్యేక రైళ్లను రద్దు చేసిన్నట్లు నరసాపురం స్టేషన్ మేనేజర్ చెప్పారు. 07169, 07170 నంబర్లలో ఆదివారం నరసాపురం నుంచి, సోమవారం సికింద్రాబాద్‌ల నుంచి రైళ్లను నడపనున్నట్లు బుధవారం రైల్వే ప్రకటించింది. అయితే ట్రాక్ నిర్వహణ కారణంగా రద్దు చేస్తున్నట్లు గురువారం వెల్లడించింది.

సర్వేయర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రఘు

నరసాపురం, ఆగస్టు 15 : రాష్ట్ర లైసెన్సుడ్ టెక్నికల్ సర్వేయర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా నరసాపురం పట్టణానికి చెందిన రఘునాథరావు ఎన్ని కయ్యారు. బుధవారం తిరుపతిలో జరిగిన సంఘం ఎన్నికల్లో జిల్లా నుంచి రఘును ఎన్నుకున్నారు. ప్రస్తుతం రఘు మునిసిపల్ ప్రైవేట్ లైసెన్సు సర్వే యర్‌గా పని చేస్తున్నారు. రఘుని పలువురు సర్వేయర్లు అభినందించారు.



ఏలూరు జిల్లా కోర్టులో జెండా ఎగుర వేస్తున్న న్యాయమూర్తి పురుషోత్తమకుమార్




ఏలూరు పోలీస్ రేంజ్ కార్యాలయంలో ఐజీ అశోక్ కుమార్..



ఏలూరు జడ్పీ కార్యాలయంలో జాతీయ నాయకులకు నివాళి

మురిసిన మువ్వన్నెల జెండా

ఏలూరు జిల్లా కోర్టులో

ఏలూరు క్రైం, ఆగస్టు 15 : ఊరూ వాడా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు గురువారం అంబరాన్ని అంటాయి.. అంతటా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏలూరు జిల్లా కోర్టులో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తమ కుమార్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండా ఎగురవేశారు.రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవ్యవస్థ పాత్ర ఎంతో కీలకమని రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను కాపాడటమే న్యాయవ్యవస్థ విధి అని పురుషోత్తమకుమార్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటాలకు న్యాయమూర్తులు, న్యాయవాదులు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండో అదనపు జిల్లా జడ్జి మంగా కుమారి, 5వ అదనపు జిల్లా జడ్జి రాజేశ్వరి, 8వ అదనపు జిల్లా జడ్జి సునీల్‌కుమార్, పోక్సో స్పెషల్ కోర్టు జడ్జి ఉమాసునంద, బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదుల ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు మాదిరెడ్డి రాము, ఉద్యోగ సంఘ నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

ఏలూరు పోలీస్ రేంజ్ కార్యాలయంలో..

ఏలూరు క్రైం : ఏలూరు పోలీస్ రేంజ్ కార్యాలయం వద్ద ఐజీ జీవీజీ అశోక్ కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. స్వీట్స్‌ను పంపిణీ చేశారు. అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశ సమగ్రతకు పాటు పడదామన్నారు. కార్యాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ కార్యాలయంలో..

ఏలూరు సిటీ : ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఆవిష్కరించారు. జాతీయ నాయకులు జాతిపిత మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీ సీఈవో సుబ్బారావు, డిప్యూటీ సీఈవో నిర్మలాజ్యోతి, దెందులూరు జడ్పీటీసీ నవకాంతం, జిల్లా పరిషత్ అడ్మినిస్టేటివ్ అధికారి ప్రకాష్ జిల్లా పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

వినూత్నం




నరసాపురంలో అగ్నికుల క్షత్రియుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకల్ని గురువారం వినూత్నంగా నిర్వహించారు. అశోక చక్రం తరహాలో గోదావరిలో 24 పడవల్ని ఏర్పాటు చేసి పడవల మధ్యలో జెండా ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే నాయకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరించారు. అలాగే పెనుగొండ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని జాతీయ జెండా రంగుల వస్త్రాలతో అలంకరించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



ఏపీ నిట్‌లో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న రిజిస్ట్రార్, సిబ్బంది



అలంపురం ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగుర వేసి వందనం చేస్తున్న బ్రాంచి మేనేజర్ హరిబాబు

ఏపీ నిట్‌లో ..

తాడేపల్లిగూడెం అర్బన్ : ప్రతీఒక్కరూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ జీఆర్‌కే శాస్త్రి అన్నారు. ఏపీ నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ మూర్తి ఆధ్వర్యంలో గురువారం ఏపీ నిట్ ప్రాంగణంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. రిజిస్ట్రార్ దినేష్‌శంకర్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతీఒక్కరూ కృషి చేయాలన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీన్‌లు డాక్టర్ కురుమయ్య డాక్టర్ వీరేష్‌కుమార్, ఆచార్యులు కిరణ్ తీపర్తి, సందీప్, శంకర్, తపస్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




మొదటి బహుమతి సాధించిన గృహ నిర్మాణ శాఖ శకటం.. రెండో బహుమతి సాధించిన వ్యవసాయ శాఖ ప్రదర్శన



ఆకట్టుకున్న శకటాలు..ప్రదర్శనలు

ఏలూరు రూరల్ ఆగస్టు 15: వివిధ ప్రభుత్వశాఖలు సాధించిన ప్రగతిని తెలియచేస్తూ ఏలూరులో ప్రదర్శించిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పోలీస్, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, వైద్య, ఆర్‌డబ్ల్యుఎస్, ఐసీడీఎస్, పశు,మత్స్యశాఖ, రాష్ట్ర విపత్తు నివారణ శాఖలు చేపడుతున్న కార్యక్రమాలపై శకటాలను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేదిశగా రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ఇళ్ల నిర్మాణాలపై గృహ నిర్మాణశాఖ రూపొందించిన శకటానికి ప్రథమ, పోలీస్‌శాఖ తీసుకుంటున్న చర్యలకు రూపొందించిన చట్టానికి ద్వితీయ, వ్యవసాయ శాఖ జిల్లాలో తీసుకుంటున్న యాజమాన్య, సాగులో మెళుకువలు ఆధునిక సేద్యం అంశాలపై రూపొందించిన శకటానికి తృతీయ బహుమతి లభించింది. మంత్రి పార్థసారథి బహుమతులను అందజేశారు.



పోలీసు శాఖకు తృతీయ బహుమతి







ప్రథమ బహుమతి సాధించిన తణుకు విద్యార్థుల ప్రదర్శన

భీమవరం టౌన్ : భీమవరం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు జాతీయ సమైక్యతను చాటాయి. వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తణుకు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థుల వందే మాతరం జాతీయ గీతాలపనకు ప్రథమ బహుమతి, భీమవరం పీఎస్ఎమ్ బాలికల హైస్కూల్ విద్యార్థులకు లెహర్ నృత్య ప్రదర్శనకు ద్వితీయ బహుమతి, నరసాపురం మండలం ఎల్‌బీ చర్ల గురుకుల పాఠశాల విద్యార్థులకు ఇండియా సలాం దేశభక్తి గేయం ప్రదర్శనకు తృతీయ బహుమతిని గెలుపొందారు .



ఏలూరులో ఆకట్టుకున్న జానపద, సంప్రదాయ నృత్య ప్రదర్శనలు



బాలిక కిడ్నాప్ యత్నం..

యువకుడిని పట్టుకున్న పోలీసులు

పాలకోడేరు, ఆగస్టు 15: గొల్లలకోడేరు గ్రామానికి చెందిన బాలికను ఒక యువకుడు కిడ్నాప్ చేసి వ్యాన్‌లో తరలిస్తుండగా పోలీసులు బుధవారం రాత్రి చాకచక్యంగా చేధించి పట్టుకున్నారు. గొల్లలకోడేరు గ్రామానికి చెందిన బాలిక 9వ తరగతి చదువుతోంది. పాలకోడేరు గ్రామానికి చెందిన ములుకుర్తి హనోక్ ఒక కంపెనీలో వ్యాన్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. హనోక్ రెండు సంవత్సరాలుగా బాలికను ప్రేమిస్తున్నానంటూ వేధిస్తున్నాడు. ఈ కోణంలోనే బుధవారం రాత్రి బాలికను తీసుకు పోవడంతో తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. భీమవరం రూరల్ సీఐ సత్యకిషోర్, భీమవరం రూరల్ సిబ్బంది, పాలకోడేరు పోలీసులు రహదారులను రాత్రి సమయంలో వాహనాలు తనిఖీ చేసి బాలికను ఎత్తుకెళ్తున యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. హనోక్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పాలకోడేరు ఇన్‌ఛార్జ్ ఎస్సై మోహనరావు తెలిపారు.

గొల్లలకోడేరులో బంగారం చోరీ

పాలకోడేరు, ఆగస్టు 15: గొల్లలకోడేరు గ్రామంలో బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు బద్దలు కొట్టి నాలుగు కాసుల బంగారం, రూ.4 వేలు నగదు దొంగిలించినట్లు పాలకోడేరు ఇన్‌చార్జ్ ఎస్సై మోహనరావు తెలిపారు. గొల్లలకోడేరులో నివాసం ఉంటున్న ఒంగోలు జిల్లాకు చెందిన ఈదర వాసుబాబు కుమార్తె చదువు నిమిత్తం గొల్లలకోడేరు వచ్చి నివాసం ఉంటున్నారు. ఈనెల 13న ఒక శుభకార్యం నిమిత్తం ఊరు వెళ్లగా అది గమనించిన దొంగలు బుధవారం రాత్రి తలుపులు బద్దలుకొట్టి చోరీకి పాల్పడ్డారు. వాసుబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఆంక్షలా !

నూజివీడులో ర్యాలీలు నిషేదిస్తూ పోలీస్ శాఖ నోటీసు



పోలీసులు జారీ చేసిన నోటీసు

నూజివీడు టౌన్, ఆగస్టు 15: ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవాల ర్యాలీలపై పోలీస్ శాఖ ఆంక్షలు విధిస్తూ నోటీసులు జారీ చేయడం పట్టణంలో చర్చకు దారితీసింది. "15.08.2024వ తేదీన జరుగు స్వాతంత్ర్య దినోత్సవాలు మీ మీ యొక్క పార్టీ ఆఫీసుల వద్దనే జండా వందనం జరుపుకోవాలని పట్టణంలో ర్యాలీలు, బహిరంగ సభలు సమావేశాలు జరపడానికి ఎలాంటి అధికారిక అనుమతులు లేనందున జరపరాదని ఈ నోటీస్ ద్వారా తెలియ పరచడమైనది" అంటూ నూజివీడు పట్టణ సీఐ మూర్తి నోటీసు జారీ చేయడం స్థానికంగా చర్చకు దారితీసింది. స్వాతంత్ర దినోత్స వేళ స్వేచ్ఛను హరిస్తూ ఇటువంటి నోటీసుల జారీ చేయ డాన్ని ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఖండించారు.స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు ర్యాలీలు నిర్వహించడం సాధారణమే.. అయితే ఎటువంటి అనుమతులు లేవంటూ నూజివీడు పట్టణ పోలీసులు వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలకు నోటీసులు పంపడంతో విమర్శలకు దారితీసింది.దీంతో పట్టణంలో ఎటువంటి ర్యాలీలు జరగలేదు. దీనిపై సీఐ వివరణ ఇస్తూ అధికార, ప్రతిపక్ష వారు ర్యాలీలు నిర్వహిస్తూ ఎదురుపడితే ఉద్రిక్త పరిస్థితులకు దారితీసే అవకాశం ఉండడంతో ముందస్తుగా నోటీసులు జారీ చేశామని తెలిపారు.



తండ్రి మృతదేహానికి తలకొరివి పెడుతున్న కుమార్తె

కూతురే కొడుకై..

రోడ్డు ప్రమాదంలో తండ్రి చనిపోవడంతో పెద్ద కుమార్తె తన తండ్రికి తలకొరివి పెట్టి తండ్రి రుణం తీర్చుకుంది. మండలంలోని బీ.కొండేపాడు గ్రామానికి చెందిన కాకి సూరిబాబు వడ్రంగి పనిచేస్తూ జీవిస్తు న్నాడు. బుధవారం రాత్రి తణుకు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సూరి బాబు మృతి చెందాడు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె దేవిశ్రీప్రియ డిప్లమో ఫైనల్ ఇయర్ చదువుతుండగా, రెండో కుమార్తె ప్రీతి ఇంటర్ మీడియట్ చదువుతోంది. సూరిబాబు మృతి అనంతరం తలకొరివి పెట్టేందుకు బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో పెద్దకుమార్తె దేవిశ్రీప్రియ తన తండ్రికి తలకొరివి పెట్టింది.

- పెంటపాడు


కలెక్టరేట్ వద్ద గాంధీజీ విగ్రహానికి కలెక్టర్ నివాళి


జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద ఎస్పీ కిశోర్ జెండా వందనం


డీపీవో కార్యాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ


ఐటీడీఏ వద్ద స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే బాలరాజు


ఉంగుటూరులో గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే ధర్మరాజు నివాళి

జాతీయ పతాకం రెపరెపలు

• ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవం • ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండా వందనం • విద్యార్థులకు మిఠాయిలు, బహుమతుల పంపిణీ

ఏలూరు సిటీ, ఆగస్టు 15: జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో గురువారం జరిగిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుకుంటూ మహా పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకోవాలన్నారు. తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డీఆర్వో డి.పుష్పమణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం ముక్కంటి, కె.భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పుష్పలత, బిసి సంక్షేమాధికారి ఆర్‌వి నాగరాణి, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో డీపీవో తూతిక శ్రీనివాస్ విశ్వ నాథ్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం మరువరాదన్నారు.

● ఏలూరు క్రైం: అమీనాపేటలో సురేష్‌చంద్ర బహుగుణ ఇంగ్లీషు మీడియం స్కూలులో ఎస్పీ కేపీఎస్.కిశోర్ జాతీయ జెండా ఎగురవేశారు. మహాత్మా గాంధీ, బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరు దేశ సమగ్రత కోసం పాటుపడుతూ మంచిపేరు పొందాల న్నారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద ఎస్పీ జాతీయ జెండా ఎగురవేశారు. ఏఎస్పీ జి.స్వరూపరాణి, డీఎస్పీ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ భవనం వద్ద అధ్యక్షుడు కోనే సీతారామ్ జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాదులు బీవీజీకే.సుబ్బారావు, పి.దినకరన్, సీతారామరావును దుశ్శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందించారు. మాండ్రు రాజేంద్ర, చింతమనేని రమేష్, అబ్బినేని విజయ్‌కుమార్, తిగిరిపల్లి సుబ్బారావు, పలువురు న్యాయాధికారులు, న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

● ఏలూరు అర్బన్: నగరంలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో జాతీయ పతాకావిష్కరణ, సేవాసంస్థల కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పారామిలిటరీ మాజీ సైనికోద్యోగుల ఆధ్వర్యంలో పోణంగి రోడ్డులోని రవితేజ హెచ్‌ఐవి ఇన్ఫెక్టెడ్ చిల్డ్రన్ వెల్ఫేర్ సొసైటీలో బాలలకు పౌష్టికాహారం, పండ్లు పంపిణీ చేశారు. మాజీ సైనికోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఏడుకొండలు, బాబూరావు, కాసురాజు, రామారావు, కామేశ్వరరావు, మురళి, రంగారావు, ముత్యాలరావు, శామ్యూల్, వీరాస్వామి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల ఎస్‌టీసీ ఎకో క్లబ్ ఆధ్వర్యంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) సౌజన్యంతో కళాశాల ప్రాంగణం, నగరంలోని ముఖ్య కూడళ్ళలో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గిరిబాబు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఎల్. వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సీఆర్‌రెడ్డి పబ్లిక్ స్కూలులో నిర్వహించిన వేడుకలో డాక్టర్ దశరథ్ బొప్పన ఎన్‌సీసీ కెడెట్ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కరస్పాండెంట్ వంకినేని రఘుకుమార్, ప్రిన్సిపాల్ పి.సాయికుమారి, బొప్పన ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

● ఏలూరు రూరల్: జిల్లా సమాచార, పౌరసంబంధాలశాఖ కార్యాలయంలో డీపీఆర్వో ఆర్‌వీఎస్ రామచంద్రరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డీఎల్‌పీఆర్వో సీహెచ్ దుర్గాప్రసాద్, కె.ధనుంజయ్‌రాజు, కార్యాలయ సిబ్బంది శౌరిప్రసాద్, బాబురావు, సాగర్, మల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు. అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంధం శేషగిరిరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బండి ప్రణవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ పెనుమచ్చ శ్రీనివాసరాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వైఎంహెచ్‌ఏ ప్రాంగణంలో అధ్యక్షుడు వై.సోమలింగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, నృత్యపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. స్థానిక రామకృష్ణాపురంలో స్వాతంత్ర్యదినోత్సవం వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి పుల్లాబొట్ల పురుషోత్తమరావు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వతంత్రసమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. శనివారపుపేటలో సచివాలయం -1 వద్ద కడిమిగంగాధర్‌రావు ఆధ్వర్యంలో స్వతంత్రదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్పొరేటర్లు అద్దంకి హరిబాబు, శ్రీనివాసరావు, శర్మ, ఎస్.దుర్గాప్రసాద్, సచివాలయ సిబ్బంది, మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, సోమిశెట్టి రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. ఏలూరు పట్టణ స్వర్ణకార్ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు కాదులూరి తిలక్ ఆధ్వర్యంలో పాలవలస, వరహాలు, కె.నారాయణరావు, సుబ్బారావు, భాస్కర్‌రావు, ఎల్.వి ప్రసాద్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాగభూషణం, సాయికృష్ణ, ఆర్.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

● ఏలూరు టూటౌన్: నగరంలో ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా జాతీయజెండా ఎగురవేశారు. ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ షేక్ నూర్జహాన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. పంపుల చెరువు, పాతబస్టాండ్ వద్ద ఆటోస్టాండ్, ఆంజనేయస్వామి ఆలయం, అంబికా థియేటర్ సెంటర్, ఏఆర్‌డీజీకే స్కూల్, అశోక్‌స్తంభం వద్ద, ఇజ్రాయిల్‌పేట, ఎన్‌టీఆర్ కాలనీ, పాలతూము సెంటర్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే చంటి జాతీయ జెండా ఆవిష్కరించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ షేక్ నూర్జహాన్ జెండా ఆవిష్కరించారు. కమీషనర్ చంద్రశేఖర్, అడిషనల్ కమిషనర్ చంద్రయ్య, ఎంహెచ్‌వో మాలతి, ఏసీపీ తిరుపతిరావు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఎంఈ కొండ్రావు డిప్యూటీ మేయర్లు గుడిదే శ్రీనివాసరావు, నూకపేయి సుధీర్‌బాబు, ఎస్ఎంఆర్.పెదబాబు, పార్థసారధి, పూజారి నిరంజన్, చోడే బాలు, జగదీశ్వరి, సోమయ్య ప్రసాద్, కార్యదర్శి బుజ్జి, నాయుడు సోము, తదితరులు పాల్గొన్నారు. నవాబుపేట కాలనీ లవ్ అండ్ హోప్ మినిస్ట్రీస్ పాఠశాలలో రెవరెండ్ ఫాదర్ మైఖేల్ ఇంజమూల జాతీయ జెండాను ఆవిష్కరించారు. డైరెక్టర్ రాపాక రాజు, మత్తే కుమార్‌రాజ, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కార్యదర్శి ఎం.శేఖర్ బాబు జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులతో వందేమాత గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● బుట్టాయగూడెం: స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించి అమరుల త్యాగాలను నేటితరం మర్చిపోకూడదని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఐటీడీఏలో జాతీయ జెండా ఎగురవేశారు. 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బి.రోహిత్‌కు ఇటుకలకోట ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం సోయం రామారావు ఇచ్చిన రూ.10 వేల నగదు ప్రోత్సాహకం ఎమ్మెల్యే అందజేశారు. బొరగం శ్రీనివాస్, పీవో జి.శ్రీనుకుమార్, ఏపీవో పీవీఎస్ నాయుడు, గడ్డమణుగు రవికుమార్, పాదం కృష్ణం, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. మండలంలో ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార సముదాయాల వద్ద జాతీయ జెండాలను అధికారులు, నాయకులు ఆవిష్కరించారు. జడ్పీ హైస్కూల్, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు వెయ్యి అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. దుద్దుకూరు, ఎస్ఆర్ పాలెం పాఠశాలల్లో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు జాతీయ జెండా ఎగురవేశారు. కరాటం వెంకటరెడ్డినాయుడు, నల్లూరి కృష్ణమోహన్, కొండేపాటి రామకృష్ణ, గుగ్గులోతు మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

● నిడమర్రు: మండలంలో తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు స్వగ్రామం ఫత్తేపురం ఉన్నత పాఠశాల ఆవరణలో జెండా ఆవిష్కరించారు. వివిధ పోటీలలో విజేతలు, ప్రతిభావంతులకు బహుమతులు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ నీలపాల సాయిప్రియ, ఉప సర్పంచ్ వెంకటేశ్వరరాజు, హెచ్‌ఎం సత్యనారాయణ, ఎస్ఎంసీ నడింపల్లి దేవి, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

● ఉంగుటూరు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉంగుటూరు సెంటర్‌లో మహాత్మ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే ధర్మరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, సర్పంచ్ బండారు సింధు, పాతూరి జగదీష్, పాతూరి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్ర మంలో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు. చేబ్రోలు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎ.మణికుమార్, నారాయణపురం జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలల్లో జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. కైకరం హైస్కూలులో విద్యార్థులు పిరమిడ్ ఆకారంలో విన్యాసాలు చేసారు. రాచూరు హైస్కూలులో విద్యార్థినులు భరతమాత వేషధారణ ఆకట్టుకుంది. ఎ.గోకవరం పాఠశాలలో దాత నెక్కంటి వెంకటేశ్వరరావు విద్యా సామగ్రి అందించారు.

● కుక్కునూరు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకుల ఆధ్వర్యంలో 150మీటర్ల జాతీయ జెండాతో గ్రామస్తులు, విద్యార్థులచే ప్రదర్శన నిర్వహించారు. కుక్కునూరు క్రాస్‌రోడ్డులో విద్యార్థుల నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ పెద్దిరాజు, ఎంపీడీవో నరసింహారావు, ఎంపీపీ గీతావాణి, టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, కోటగిరి సత్యనారాయణ, పిచ్చుక రాజు, జనసేన నేతలు ఎం.యుగంధర్, గోపాలకృష్ణ, బీజేపీ నేత లక్ష్మణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

● పోలవరం: మండలంలో డీఎస్పీ, కార్యాలయం, మండల పరిషత్, తహసీల్దారు, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, గ్రామ సచివాలయాలు, పాఠశాలలు, పీహెచ్‌సీల వద్ద జాతీయ పతాకం ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. తహసీల్దారు సాయిరాజు, ఎంపీడీవో జి.శ్రీను, ఎస్ఐ పవన్ కుమార్, ఎస్ఈబీ సీఐ వీరబాబు. పొడుం పుష్ప, సబ్బారపు శ్రీరామ్మూర్తి, మైగాపుల విజయదుర్గ, మైగాపుల ప్రసాద్, సిరిపురపు ప్రసాద్, కొక్కెర వెంకటలక్ష్మి, జారం సీతారామలక్ష్మి, కలుం బాపిరాజు, ఫైదా నాగరాజు, కుంచే దొరబాబు, బొడ్డు కృష్ణ, నల్లా రాంబాబు, ప్రళయమూర్తి, జల్లేపల్లి రాజా, పోతుల శ్రీను, మంగిన కొండ, కరిబండి నాగరాజు, కామిశెట్టి నాగరాజు, సోమరౌతు అనితకుమారి, కొణతాల ప్రసాద్ పాల్గొన్నారు.

● జీలుగుమిల్లి: సమర యోధుల త్యాగఫలమే స్వాతంత్ర్యమని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. తహసీల్దారు కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొర్స పోశమ్మ, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. నాయకులు జి.రవికుమార్, ఎస్.సాయి, పి.రాము, సీహెచ్.ప్రసాద్, కెఎల్.ప్రసాద్, ఎస్సై వి.చంద్రశేఖర్, సర్పంచ్ చిర్రి జగదాంబ, ఎంపీడీవో కెఎం.మంగతాయారు, ఏపీవో జాన్‌వెస్లీ ఉన్నారు.

● ద్వారకాతిరుమల: తహసీల్దారు కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దారు దుర్గా మహాలక్ష్మి, ఎం.నాగులపల్లి ఎంపీయూపీ పాఠశాల వద్ద వీరవల్లి వీరాంజలి, పాఠశాల హెచ్‌ఎం రమణారావు జాతీయ జెండా ఎగురవేశారు. తిమ్మాపురం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రజనీ, టీడీపీ నాయకుడు పోలిన శ్రీను తదితరులు స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

● పెదపాడు: తహసీల్దారు కార్యాలయంలో ఎస్‌వీడీపీ ప్రసాద్‌బాబు, మండల పరిషత్‌లో ఎంపీడీవో తేజరతన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కె.శుభశేఖర్ జెండా వందనం చేసి, విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయ, పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

● చింతలపూడి: ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలు, రాజకీయపార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రమద్వర, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బి.రాంబాబు, మున్సిపాలిటీ వద్ద కమిషనర్ ప్రసాద్‌రాజు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ ప్రసాద్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద డాక్టర్ రసూల్, ప్రభుత్వ హైస్కూల్లో హెచ్‌ఎం సుధాకర్, జడ్పీహైస్కూల్లో ఎస్ఎంసీ చైర్మన్ ఆర్.గంగమ్మ, పాత చింతలపూడిలో నాగభూషణం, అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ నందిపాం వెంకన్నబాబు జెండా ఆవిష్కరించారు. నాగిరెడ్డిగూడెం గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ బ్రాహ్మణేశ్వరమ్మను ఎస్ఎంసీ చైర్మన్ జి.నాగరాజు సన్మానించారు. కూటమి నాయకులు పక్కాల వెంకటేశ్వరరావు, కొత్తపూడి శేషగిరి, చంద్రశేఖర్‌రెడ్డి, టీఎన్‌వీ కుమార్, మధుబాబు, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విస్సంపల్లి సుందర్‌రావు జెండా ఆవిష్కరించారు.

● లింగపాలెం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండా పండుగ నిర్వహించారు. సర్పంచ్‌లు, అధికారులు, నాయకులు జాతీయ పతాకం ఆవిష్కరించారు. సింగగూడెం పాఠశాలలో మోరంపూడి మల్లికార్జున్‌రావు, తదితరులు మాట్లాడారు. విద్యార్థులకు మిఠాయిలు పంచారు.

● టి.నరసాపురం: ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయాల్లో జడ్పీ హైస్కూల్ బండివారిగూడెం, తిరుమలదేవిపేట పాఠశాలలు ఎంపీపీ, ఎస్ఎంసీ చైర్మన్‌లు జాతీయ జెండా ఎగురవేశారు. తిరుమల దేవిపేటలో పాఠశాల స్థలదాతను టీడీపీ నాయకులు తోట లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో సన్మానించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

● వేలేరుపాడు: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. టీడీపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. హెచ్‌ఎం శ్రీనివాసరావు మాట్లాడారు. గుర్రి నాగమౌనిక, గారపాలి వర్షిణికి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

● భీమడోలు: తహసీల్దార్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. పారిశుధ్య కార్మికులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. తహసీల్దార్ రమాదేవి, ప్రత్తి మదన్, ఈతకోట సత్యకృష్ణ, దుర్గారావు, సాయి, వెజ్జు రాంబాబు, పల్లవి, రఘు, తదితరులు పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, బీజేపీ కార్యాలయంలో వెజ్జు ధర్మారావు జెండాను ఎగురవేశారు.

● జంగారెడ్డిగూడెం: పట్టణం, మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కె.అద్దయ్య కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. తహసీల్దారు స్లీవజోజీ, సీఐ రాజేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ప్రసాద్‌బాబు తమ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. టీడీపీ కార్యాలయం వద్ద రావూరి కృష్ణ, బోసుబొమ్మ సెంటర్‌లో పరిమి సత్తిపండు పాల్గొన్నారు.


కుక్కునూరులో స్వాతంత్ర్య వేడుకల్లో కూటమి నాయకులు


పోలవరంలో కూటమి నాయకుల జాతీయ పతాకావిష్కరణ


ఫత్తేపురం ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు


లింగపాలెంలో జెండా ఆవిష్కరణలో చిన్నారుల వేషధారణ


పెదపాడు పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ పతాకావిష్కరణ


శనివారపుపేటలో గాంధీ విగ్రహానికి కార్పొరేటర్ల నివాళి


ఏలూరులో జాతీయ పతాకాలతో బాలలు, మాజీ సైనికోద్యోగులు

దాతల సహకారాన్ని వినియోగించుకోవాలి


విగ్రహాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతమనేని

దెందులూరు, ఆగస్టు 15: దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో స్థల దాత గారపాటి హైమవతిదేవి, సరస్వతి దేవిల విగ్రహాలను గురువారం చింతమనేని ప్రభాకర్, మద్దిపాటి సీతారామమోహన్‌రావు ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే చింతమనేని పరిశీలించారు. జాతీయ జెండా ఎగరవేశారు. ప్రగతి విద్యా సంస్థల చైర్మన్ మోటపర్తి రాజా, టీడీపీ మండల అధ్యక్షుడు మాగంటి మిల్లుబాబు, తెలుగు యువత అధ్యక్షుడు మోతుకూరి నాని, సంపంగి తిలక్, టీడీపీ నేతలు గారపాటి కొండయ్యచౌదరి, యిప్పిలి వెంకటేశ్వరావు, ఎంపీటీసీ శేషారత్నం, సర్పంచ్ ఏసమ్మ, మహేష్ యాదవ్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

పాఠశాల విద్యార్థులకు భోజనం అందించడానికి రమేష్ ఆసుపత్రి వ్యవస్థపకులు మద్దిపాటి సీతారామ్మోహన్‌రావు దెందులూరులో నిర్మించిన అక్షయపాత్ర కమ్యూనిటి వంటశాలలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పరిశీంచారు. రామ్మోహన్‌రావును చింతమనేని అభినందించారు.

అపారిశుధ్యం.. ఎమ్మెల్యే ఆగ్రహం

దెందులూరులో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడి చెత్త అక్కడే ఉందని, చర్యలు తీసుకోరా అని ఎంపీడీవో శ్రీలత దృష్టికి తీసుకెళ్లారు. మెయిన్ రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త కుప్పలను ఎమ్మెల్యే ఫొటో తీసి ఎంపీడీవోకు ఫోన్‌లో పంపించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.

జాతీయ పతాకావిష్కరణలో వివక్ష

బుట్టాయగూడెం, ఆగస్టు 15: రెడ్డిగణపవరం హైస్కూల్లో విద్యాకమిటీ చైర్మన్ కాకుండా ఇతరులతో జాతీయ జెండా ఆవిష్కరించడంపై కేవీపీఎస్ నాయకుడు అందుగుల ఫ్రాన్సిస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. చైర్మన్ దళితుడు కావడంతో ఆయనను పక్కనపెట్టి కూటమి నాయకులు జెండా ఎగురవేశారన్నారు. అప్పుడే దళితులపై దాడులు ప్రారంభమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక నాయకులు మాత్రం చైర్మన్ అనుమతితోనే కార్యక్రమం జరిపించినట్లు చెబుతున్నారు.

న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

ఏలూరు క్రైం, ఆగస్టు 15: ఏలూరు తాలూకా న్యాయశాఖ ఉద్యోగుల సంఘ సమావేశం జిల్లా కోర్టు ఆవరణలో గురువారం నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా డి శ్రీనివాసరావు, అధ్యక్షుడిగా డి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పి గుర్వి నాయుడు, కార్యదర్శిగా జి.విజయ్‌బాబు, జాయింట్ సెక్రటరీలుగా పద్మజ, ఎండి రహమ్‌తుల్లా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి భూషణం, ట్రెజరర్‌గా డి.లలితా నాగకుమారి, సభ్యులుగా ఎం నాగసాయికుమార్, హరీష్, రత్నకుమారి, ఎస్ఎల్ భాస్కరరావు, వి.విజయదుర్గ, సీహెచ్‌వీవీ.సుజాత, ఎం మోహనరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మాల మహానాడు కార్యవర్గం ఎన్నిక

ఏలూరు టూటౌన్, ఆగస్టు 15: మాలమహానాడు నగర కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా శ్రీకాంత్, మండల అధ్యక్షుడు నక్కా రవికుమార్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా రంగారావు నియమితులయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌బాబు నియామకపత్రాలు అందజేశారు.


కలెక్టర్ వెట్రిసెల్వి దంపతులు, ఎస్పీ కిశోర్ దంపతులు

ఉల్లాసంగా 'హై టీ'

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం 'హై టీ' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. జిల్లా అధికారులను కలెక్టర్ కె వెట్రిసెల్వి దంపతులు సాదరంగా ఆహ్వానించారు. సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. - ఏలూరు సిటీ


హై టీ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు


టీడీపీ కార్యాలయంలో విద్యార్థులకు బహుమతుల పంపిణీ


జనసేన పార్టీ కార్యాలయం వద్ద జెండా వందనం


బీజేపీ నేతల పతాకావిష్కరణ, సైనిక సంఘ భవన ప్రారంభం

రాజకీయ పార్టీ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ

ఏలూరు టూటౌన్/కార్పొరేషన్/రూరల్, ఆగస్టు 15: టీడీపీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు గురువారం జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య పాల్గొన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

పవరుపేటలోని జనసేన కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి అప్పల నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నాయకులు రాఘవయ్యచౌదరి, సిరిపల్లి ప్రసాద్, నగిరెడ్డి కాశీ నరేష్, దోనేపూడి లోవరాజు, నిమ్మల జ్యోతికుమార్, కస్తూరి సాయి తేజస్విని, కావూరి వాణిశ్రీ, బొత్స మధు, కందుకూరి ఈశ్వరరావు, ఎట్రించి ధర్మేంద్ర, రవి, దోసపర్తి రాజు, ఫైడి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్‌కిశోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ పాల్గొన్నారు. జాతీయజెండాను దుర్గారావు ఆవిష్కరించారు. నడపన దానభాస్కర్, కుసుమకుమారి, నాగంశివ తదితరులు పాల్గొన్నారు.

కోటదిబ్బ మాజీ సైనికుల జిల్లా సంఘం ఆధ్వర్యంలో వేడుకల్లో బీజేపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి, తపనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నూతనంగా నిర్మించిన సంఘ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ గవర్నర్ కె.వేణుబాబు, సంఘం గౌరవ అధ్యక్షులు వాసుకి శర్మ, అధ్యక్షులు కేతినీడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రహారంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్‌రావు, కమ్ముల కృష్ణ, దాసరి రాంప్రసాద్, కొమ్మన సాంబశివరావు, తీడా సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర సంగ్రామంలో కమ్యూనిస్టుల చిరస్మరణీయమైన పాత్ర వహించారన్నారు. స్వాతంత్రం సిద్ధించి 77 ఏళ్ల పూర్తయినా స్వాతంత్ర ఫలాలు పేదలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, బండి వెంకటేశ్వరరావు, ఉప్పాల కన్నబాబు, కొండేటి బేబి, ఉప్పలూరి హేమశంకర్, భజంత్రి శ్రీనివాస్, అడ్డగర్ల లక్ష్మి, ఇందిర, మావూరి విజయ, నాగం అచ్యుత్ పాల్గొన్నారు. ఆర్‌ఆర్‌పేట ఎన్టీఆర్ పార్కు వద్ద జోనల్ మునిసిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. నాయకులు పెద్దిరాజు, అప్పలరాజు, రమణ, శ్రీనివాస్, రామకృష్ణ, హరినాథ్‌బాబు, దుర్గాప్రసాద్, కందుల శ్రీను, సింహాచలం పాల్గొన్నారు.

స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లో త్రిచక్ర ఆటోస్టాండ్ డ్రైవర్స్ యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో జె.గోపి, వి.సూరిబాబు, సీహెచ్.అమరకుమార్, బి.చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. యూనియన్ నాయకులు కోల రాజు, శ్రీనాథ్, అడ్డాల నాని, సీతారాం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గాంధీ విగ్రహానికి నివాళి


ఏలూరు సీపీఐ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ


సీఐటీయూ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం

సంక్షిప్త సమాచారం..

- **ఏలూరు కార్పొరేషన్ :** జాతీయ యువజన కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న శక్తి సూపర్ శ్రీ కార్యక్రమాన్ని రాయల సతీష్ ఆధ్వర్యంలో చాటపర్రు అంధ బాలికల వసతిగృహంలో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రవీణ్‌కుమార్, భట్టు శ్రీకాంత్, బొందిలి రామ్‌సింగ్, ఘంటా గోపి, సరస్వతి, ఘంటా గోపి పాల్గొన్నారు.
- **ఏలూరు టూటౌన్ :** అశోక్‌నగర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బీటెక్ విద్యార్థికి ఎమ్మెల్యే చంటి ల్యాప్‌ట్యాప్‌ను అందించారు. ఎన్‌సీసీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.
- **టి.నరసాపురం :** లోని బండివారిగూడెం పాఠశాలలో నలుగురు విద్యార్థులకు హెచ్‌ఎం డి.బాజా దుస్తులు పంపిణీ చేశారు. సర్పంచ్ కాశీ దంపతులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ పాల్గొన్నారు.
- **కుక్కునూరు :** అమరవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు రూ.50వేలు విలువ చేసే కంప్యూటర్‌ను అందజేశారు. 1990-91లో ఆ పాఠశాలలో 10వ తరగతి చదివిన గంజి రామచక్రధరరావు, వల్లాల రవీంద్రనాథ్ గురువారం హెచ్‌ఎం సత్యనారాయణకు అందజేశారు.
- **పోలవరం :** మండలంలో తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా జాతీయ పతాకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తపన ఫౌండేషన్ ప్రతినిధి మల్లిపూడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.
- **జీలుగుమిల్లి :** జీలుగుమిల్లి తహసీల్దారుగా డీటీ బొర్రా సందీప్ అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయన్నారు.
- **భీమడోలు :** మాధురి జూనియర్ ఒకేషనల్ కళాశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఖోఖో, పరుగుపందెం, వాలీబాల్, కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రేమ్‌కుమార్, ఈతకోట సుబ్బారావు, నాగబాబు, సంజీవరావు, ప్రిన్సిపాల్ అశోక్ పాల్గొన్నారు.
- **ద్వారకాతిరుమల :** వేంకటేశ్వరస్వామిని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు మర్యాదలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఆయన వెంట టీడీపీ నాయకులు కూరాకుల బుజ్జి, ఇమ్మడి రత్నాజీ, గువ్వల మావుళ్ళు, రేపూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


కైకలూరులో వివిధ వేషధారణలో ఉన్న విద్యార్థులతో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని


ముదినేపల్లి స్వాతంత్ర్య వేడుకల్లో ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు


నూజివీడులో వివిధ వేషధారణలలో చిన్నారులు


ఆగిరిపల్లి హైస్కూల్ గాంధీబొమ్మ వద్ద వేడుకలు


కలిదిండిలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ చందన


ముదినేపల్లి మండలం వడాలి హైస్కూల్‌లో కళాకారిణిలను అభినందిస్తున్న నరసింహారావు

మువ్వన్నెల జెండా రెపరెపలు

నూజివీడు టౌన్, ఆగస్టు 15: పట్టణంలోని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు కార్యాలయంలో గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ తాలం వెంకటేశ్వరరావు, నూజివీడు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గా ప్రసాద్, టీడీపీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు పరిమి సాగర్, జనసేన పార్టీ కార్యాలయంలో కూటమి నేతలు నూతక్కి వేణుగోపాలరావు, పట్టణ అధ్యక్షుడు మల్లిశెట్టి జగదీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో భవానీశంకరి, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్, సీఐ ఎంవీవీఎస్ఎన్ మూర్తి, మున్సిపల్ ఛైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గా, పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, కోర్టు హాల్ ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి పెద్ద కాసిం జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

నూజివీడు త్రివిధ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సామాజిక సేవకులు బీఎస్ఎస్‌టీ సాయి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకుంది.

● ముసునూరు : మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముసునూరు సచివాలయంలో సర్పంచ్ కొండేటి విజయలక్ష్మి యిర్మియా, ఎంపీపీ కొండా దుర్గాభవాని, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంఈవో బీవీ సుబ్బారావు, వారివారి కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పి.వాసు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు కరిముల్లా, ఇవాంజలి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. గురుకుల బాలికల, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో అలరించారు. గాంధీజీ, అంబేడ్కర్, నెహ్రూ చిత్రపటాలకు నివాళులర్పించి, గ్రామసభలను నిర్వహించారు. వైస్ఎం పీపీ కోటగిరి రాజా, జడ్పీటీసీ డాక్టర్ ప్రతాప్, ఎంపీడీవో జి.రాణి, ఏపీవో రోజ్‌లీల, పాల్గొన్నారు. కూటమి నాయకుల ఆధ్వర్యంలో గ్రామాల ప్రధాన కూడళ్లలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, మిఠాయిలు పంచారు. నాయకులు పి.నాగబాబు, కె.గంగారామ్, యు.గణేష్, ఆర్.ఆంజనేయులు, టి.సత్యనారయణ, కె.శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.


చాట్రాయిలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ నిర్మల

● ముదినేపల్లి : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ రామిశెట్టి సత్యనా రాయణ, తహసీల్దార్ సుబానీ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ వెంకట్ కుమార్ జాతీయ జెండా ఎగురవేసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీలు సునీత, సుకన్య, కార్యాలయ అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఎన్‌డీఏ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో కూటమి నాయకులు కోడూరు శేషబాబు, ఈడే సుధాకర్, కోటప్రోలు కృష్ణారావు, వీరంకి వెంకటేశ్వరరావు, అడుసుమిల్లి సాయికృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక ఇండో సాక్సన్ పాఠశాల కరస్పాండెంట్ జార్జి ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ముదినేపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కైకమ్మ పారిశుధ్య కార్మికులను సత్కరించగా, వడాలి హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో టీడీపీ నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, శ్రీహరిపురం సచివాలయం వద్ద సర్పంచ్ పి.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.


ముసునూరు గుడిపాడులో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు

● చాట్రాయి : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లంకా నిర్మల, రెవెన్యూ ఆఫీస్‌లో తహసీల్దార్ ప్రశాంతి, భారతీయ స్టేట్ బ్యాంకులో మేనేజర్ కిరణ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కేసీహెచ్ స్వామి, చాట్రాయి సచివాలయంలో సర్పంచ్ దామెర ఉష, బూరుగ్గూడెం సచివాలయంలో సర్పంచ్ దేశిరెడ్డి హైమావతి, బీజేపీ ఆఫీస్‌లో సీనియర్ నాయకుడు గడ్డం సంజీవరెడ్డి, పోలవరం సెంటర్‌లో మాజీ సర్పంచ్ చెలికాని బాబ్జీ, చనుబండ సెంటర్‌లో తెలుగురైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. మండలంలోని అన్ని పాఠశాలలో ఎస్ఎంసీ ఛైర్మన్లు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. వివిధ రకాల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. ఎంపీడీవో దుర్గాప్రసాద్, ఎంఈవో బ్రహ్మాచారి, వైస్ ఎంపీపీ చల్లగుళ్ళ జగన్మోహనరావు, ఏపీవో లక్ష్మీకుమారి అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

● కలిదిండి, ఆగస్టు 15 : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, సర్పంచ్ మారుతి ప్రసన్న, తహసీల్దార్ రామకృష్ణ, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ వెంకటేశ్వరరావు, పెదలంక జడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం నాగేశ్వరరావు వారి వారి కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వీట్లు పంచారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు, పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను అందించారు.

● ఆగిరిపల్లి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆగిరిపల్లిలో ఘనంగా జరిగాయి. జడ్పీహెచ్ హైస్కూల్లో ఎస్ఎంసీ ఛైర్మన్ ఆవుల నరేష్ జాతీయ జెండా ఎగరవేయగా గ్రామ సర్పంచ్ శ్రీలక్ష్మీవిక్టర్, ఎంఈవో -2 ఆనంద్‌కుమార్, వైస్ ఛైర్మన్ బట్టుమర్తి స్రవంతి, సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం 2023- 24, 10వ తరగతి స్కూల్ ఫస్ట్ వచ్చిన కుమారి రొంపిచర్ల లాస్నికకు సూరెడ్డి రంగారావు గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు శోభనాచలపతి రూ. పది వేలు అందజేశారు. అలాగే స్కూల్ సెకండ్ వచ్చిన కుమారి, షేక్ దిల్షాద్, రాజులపాటి కీర్తిలకు ముక్కాల సుబ్బారావు, రాజ్యలక్ష్మి, జ్ఞాపకార్థం వారి కుమారుడు ముక్కాల సత్యనారాయణ, కనకదుర్గ దంపతులు ఒక్కొక్కరికి రూ.5వేలు అందజేశారు. విద్యార్థులకు ఆగిరిపల్లి వైశ్య వ్యాపార ప్రముఖులు యండూరి నరసింహమూర్తి, యండూరి ప్రణీత్, యండూరు సుధీర్ వీరి ముగ్గురు రూ.25 వేలు విలువ గల భోజనం ప్లేట్లు అందజేశారు. టౌన్ టీడీపీ అధ్యక్షులు పామర్తి నరసింహారావు, మండల టీడీపీ నాయకులు మాదల శివరాం ప్రసాద్, ముల్లంగి శ్రావణ్‌కుమార్, సయ్యద్ ఖాదర్ బాష, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆగిరిపల్లి సెంటర్లోని ఆర్యవైశ్య సామాజిక వర్గ నిర్వహణలో మహాత్మగాంధీ పొట్టి శ్రీరాములు విగ్రహాల వద్ద సర్పంచ్ చవటపల్లి లక్ష్మి, విక్టర్ బస్టాండ్ సెంటర్‌లో ఏఎస్ఐ తవేరియా నాయక్, రామకృష్ణ, కో ఆపరేటివ్ సొసైటీలో మండల డవలప్‌మెంట్ ఆఫీసులో, వెలుగు ఆఫీస్‌లో, అమ్మవారిగూడెం, శోభనాపురం, తోటపల్లి స్కూల్లో జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు.

● మండవల్లి : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు చిన్నారులకు స్వీట్లు, చాక్లెట్లు పంచారు. గాంధీ ఆశ్రమంలో కైకలూరు నియోజకవర్గ టీడీపీ నాయకుడు దుర్గాప్రసాద్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భైరవపట్నం, మండవల్లి, లింగాల, ఇంగిలిపాకలంక, నుచ్చుమిల్లి గ్రామాల్లో జెండా వందనంలో దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. సర్పంచ్ మెండా ఝాన్సీ, జన్మభూమి కమిటీ మాజీ నాయకులు ఎం.సత్తిబాబు, బి.రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

● కైకలూరు : స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా న్యాయస్థానాల సముదాయంలో సీనియర్ న్యాయసేవాధికారిణి వీవీఎస్‌వీ లక్ష్మి, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షుడు వేంపాటి సాయి,తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఉదయభాస్కరరావు, టౌన్ పోలీసు స్టేషన్ వద్ద సీఐ కృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. జూనియర్ సివిల్ జడ్జి ఎం.శివకిరణ్, సభ్యులు పాల్గొన్నారు. కైకలూరు పెద్దమసీదులో, కిరాణ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీబొమ్మసెంటర్లో, విద్యాంజలీ విద్యాసంస్థల్లో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆటపాక, కైకలూరులో, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అడవి కృష్ణ, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ డీఎం నవరత్నకుమారి జాతీయ జెండాను ఎగురవే శారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు, కూటమి నేతలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కైకలూరు ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్ ప్రారంభించారు. గుండె పరీక్షలు, కంటి పరీక్షలు, బీపీ, షుగరు, పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

ముదినేపల్లి ఏఎన్‌ఎంకు అవార్డు


మంత్రి పార్థసారధి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఏఎన్ఎం ఎలీనా రాణి

ముదినేపల్లి, ఆగస్టు 15 : ముదినేపల్లి పీహెచ్‌సి పరిధిలోని ముదినేపల్లి-2 ఏఎన్ఎం నిమ్మగడ్డ ఎలీనారాణి ఉత్తమ ఏఎన్‌ఎంగా అవార్డు సాధించింది. వైద్య సేవలను అందిస్తూ విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చినందుకు ఆమెకు ఈ అవార్డు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఏలూరులో జరిగిన కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఈ అవార్డును ఎలీనా రాణికి అందజేశారు. కలెక్టర్ వెట్రిసెల్వి ఆమెను అభినందించారు.

మండల విద్యాశాఖాధికారికి ఉత్తమ అవార్డు


మంత్రి, కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ ఎంఈవో అవార్డును అందుకుంటున్న రామారావు

కైకలూరు, ఆగస్టు 15: మండల విద్యాశాఖాధికారి దొడ్డా రామరావు ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఏలూరులో గురువారం జరిగిన స్వా తంత్ర్య దినోత్సవ వేడుకల్లో గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కలెక్టర్ వెట్రీ సెల్వీ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు.

బత్తుల ఆశయ సాధనకు కృషి చేయాలి


సంస్మరణ సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్

నూజివీడు టౌన్, ఆగస్టు 15: పేదల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తూ తుది శ్వాస విడిచిన సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్ అన్నారు. దిగవల్లిలో గురువారం బత్తుల సంతాప సభను ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అటవీ, బంజర భూముల పోరాటంలో వెంకటేశ్వరావు పాత్ర మర్చిపోలేనిదన్నారు. ఆయన జీవితం ముందు తరాలకు ఆదర్శమన్నారు. సీపీఐ ఎంఎల్ నాయకులు హరినాథ్, జాతీయ సమితి నాయకురాలు ఎ.వనజ, డేగా ప్రభాకర్, కె.నాగేశ్వరరావు, బి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు బహుమతి


విద్యార్థికి అవార్డు అందజేస్తున్న నిర్వాహకులు

ముదినేపల్లి, ఆగస్టు 15 : పెద గొన్నూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2023-24 విద్యాసంవత్సరంలో పదో తరగతి అత్యధిక మార్కులు సాధించిన విశ్వనాధ్రిపాలెంకు చెందిన శాయిల గీతికకు ఆ గ్రామ ప్రముఖుడు, సినీ నిర్మాత డాక్టర్ కేఎల్ నారాయణ నగదు అవార్డు దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన తరపున రూ. ఐదు వేల నగదు అవార్డును సర్పంచ్ తాడంకి శిరీష, ఎస్ఎంసీ ఛైర్మన్ గుడిసేవ లక్ష్మణరావు విద్యార్థి గీతికకు అందజేశారు. పలువురు ఉత్తమ విద్యార్థులకు హెచ్ఎం ఉదయ భాస్కర్ నగదు బహుమతులు అందజేశారు.

తాగునీటి చెరువులను పూర్తిగా నింపుతాం


మోటారు పంపులతో తోడుతున్న నీరు

కలిదిండి, ఆగస్టు 15 : అడుగంటిన తాగునీటి చెరువు లను పూర్తిగా నింపుతా మని ఇరిగే షన్ ఏఈఈ సిద్ధార్థ గురువారం తెలిపారు. కోరుకొల్లు లాకుల వద్ద సీబీ కెనాల్‌లో వాట ర్ లెవల్ 10 పాయింట్లు పెరిగిందన్నారు. దీంతో మూల్లంకలో అడుగంటిన తాగు నీటి చెరువుకు నీటి వంతు వెళ్తుందన్నారు. మోటార్ పంపు సెట్‌లతో చెరువులను నింపుతున్నారన్నారు. కాల్వలో పలు చోట్ల గుర్రపు డెక్క, తూడు, చెత్త చెదారం పేరుకుపోవడంతో నీటి సరఫరాకు అంతరాయం కలుగు తుందన్నారు. డెక్క తొలగింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం సీబీ కెనాల్ వాటర్ లెవల్ పెరగడంతో తాగునీటి చెరువులను నింపుతున్నారు.


ఎంపీడీవోగా మల్లీశ్వరి బాధ్యతల స్వీకరణ

ముదినేపల్లి, ఆగస్టు 15 : ఎంపీడీవోగా పి.మల్లీశ్వరి గురువారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఆమె ముదినేపల్లి నుంచి పల్నాడు జిల్లా పెదకూరపాడు ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. తిరిగి ఆమెను ముదినేపల్లికి బదిలీ చేశారు. ఇదిలా ఉండగా, ఆమె పల్నాడు జిల్లాలో ఉత్తమ ఎంపీడీవోగా అవార్డును స్వాతంత్ర్య దినోత్సవం సవందర్భంగా నర్సారావుపేట కలెక్టర్ కార్యాలయంలో అందుకున్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఆంక్షలా?

నూజివీడులో ర్యాలీలు నిషేధిస్తూ పోలీస్ శాఖ నోటీసు

నూజివీడు టౌన్, ఆగస్టు 15: ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవాల ర్యాలీలపై పోలీస్ శాఖ ఆంక్షలు విధిస్తూ నోటీసులు జారీ చేయడం పట్టణంలో చర్చకు దారి తీసింది. "15.08.2024వ తేదీన జరుగు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మీ మీ యొక్క పార్టీ ఆఫీసుల వద్దనే జండా వందనం జరుపుకోవలసినదిగానూ, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నూజివీడు పట్టణంలో ర్యాలీలు, బహిరంగ సభలు మరియు బహిరంగ సమావేశాలు జరపడానికి ఎలాంటి అధికారిక అనుమతులు లేనందున, మీరు నూజివీడు పట్టణం లో ఎలాంటి ర్యాలీ, బహిరంగ సభలు మరియు బహిరంగ సమావేశాలు జరపరాదని మీకు ఈ నోటీస్ ద్వారా తెలియపర చటమైనది" అంటూ నూజివీడు పట్టణ సీఐ ఎంవీవీఎస్ మూర్తి నోటీసు జారీ చేయడం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. స్వాతంత్ర దినోత్స వేళ స్వేచ్ఛను హరిస్తూ ఇటువంటి నోటీసుల జారీ చేయడాన్ని ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఖండించారు. ఏటా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు నూజివీ డు పట్టణంలో భారీ ర్యాలీలు నిర్వహిస్తూ వివిధ వార్డుల్లో జాతీయ జెండాలను ఆవిష్కరిస్తూ కార్యక్రమాలు నిర్వహించేవారు. అయితే ప్రస్తుత సంవత్స రంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు జాతీయ పతాకా విష్కరణ కార్యక్రమాలు ఆయా కార్యాలయాలకే పరిమితం కావాలని ర్యాలీలకు కాని బహిరంగ సమా వేశాలకు కాని ఎటువంటి అనుమతులు లేవంటూ నూజివీడు పట్టణ పోలీసులు వివిధ రాజకీయ పార్టీల కార్యాల యాలకు నోటీసులు పంపడంతో పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై ఆంక్షలు విధించడం తీవ్ర చర్చనీయా ంశమైంది. దీంతో పట్టణంలో ఎటువంటి ర్యాలీలు జరగలేదు. కాగా, దీనిపై సీఐ వివరణ ఇస్తూ అధికార, ప్రతిపక్ష వారు ర్యాలీలు నిర్వహిస్తూ ఎదురుపడితే ఉద్రిక్త పరిస్థితులకు దారితీసే అవకాశం ఉండడంతో ముందస్తుగా నోటీసులు జారీ చేశామని తెలిపారు.



పోలీసులు విడుదల చేసిన నోటీస్

గుడిపాడులో డెంగీ కేసు నమోదు

ముసునూరు, ఆగస్టు 15: మండలంలోని గుడిపాడులో డెంగీ పాజిటివ్ కేసు గురువారం నమోదైంది. దీంతో రమణక్కపేట పీహెచ్ వైద్యులు కరిముల్లా ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా సర్వేలెన్స్ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర, నూజివీడు సబ్ యూనిట్ ఆఫీసర్ యలమందలు పరిశీలించారు. డెంగీ కేసు నమోదైన వ్యక్తి ఇంటి చుట్టు ఉన్న 50 ఇళ్లల్లో ప్రతి ఇంటిలో పారిశుధ్యాన్ని వారు పరిశీలించారు. అనంతరం ఫీవర్ సర్వే చేయించి, వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఇద్దరుకు మాత్రం సాధరణ జ్వరం ఉందని, మిగిలిన వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని వైద్యులు కరిముల్లా తెలిపారు. సర్పంచ్ రాజబోయిన శ్రీదేవి ఆధ్వర్యంలో పారిశుధ్య మెరుగుకు చర్యలు చేపట్టారు. గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ డెంగీ వచ్చిన వ్యక్తి గుడిలో అర్చకులుగా పనిచేస్తారని, ఆయన ఇటీవల కాశీ యాత్రకు వెళ్ళి వచ్చిన తరువాత మూడు రోజులపాటు అనారోగ్యానికి గురయ్యారని తెలిపారు. వైద్య పరీక్షలు చేయగా డెంగీ ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగానే ఉందని, వారం రోజులపాటు గ్రామంలో వైద్య శిబిరం కొనసాగుతుందని ఆయన తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణారావు, ఏఎస్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


గుడిపాడులో మెడికల్ క్యాంప్‌ను పరిశీలిస్తున్న సర్వేలెన్స్ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర

అదృశ్యమైన వివాహిత ఆత్మహత్య


లక్ష్మీ భవాని (ఫైల్)

ముదినేపల్లి, ఆగస్టు 15 : గ్రామంలో ఈ నెల ఎనిమిదిన ఇంటి నుంచి వెళ్లిపోయిన వివాహిత కోన మహాలక్ష్మి భవానీ (32) విజయవాడలో శవమై కనిపించింది. ఆమె రైవస్ కాల్వలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా గుర్తించారు. ఆ కాల్వలో విజయవాడ గాంధీ నగర్ లో ఏలూరు లాకుల వద్ద లక్ష్మీభవానీ మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబంలో ఏర్పడిన మనస్పర్థల నేపథ్యంలో 'అమ్మా నాకు బతకాలని లేదు జీవితంపై విరక్తితో ఇంటి నుంచి వెళ్లిపోతున్నాను, నా కుమార్తె ధన్విని జాగ్రత్తగా చూసుకో, ఎవరినీ ఏమి అనవద్దు' అంటూ తన తల్లినుద్దేశించి ఒక లెటర్ రాసి లక్ష్మీభవానీ ఇంటి నుంచి వెళ్లిపోగా, అప్పటి నుంచి పోలీసులు, కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం గాలిస్తూనే ఉన్నారు. ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు విజయవాడ పోలీస్ స్టేషన్‌లో బస్సు దిగిన లక్ష్మీభవాని రాత్రికి దగ్గరలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్దకు వచ్చి రైవస్ కాల్వలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు రెండు రోజుల క్రితం విజయవాడ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా గుర్తించారు. దీంతో ఆ కాల్వలో వెతకగా బుధవారం అర్ధరాత్రి ఏలూరు లాకుల వద్ద చెత్తలో ఇరుక్కుపోయిన ఆమె మృతదేహాన్ని విజయవాడ, ముదినేపల్లి పోలీసులు, కుటుంబ సభ్యులు గుర్తించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆమె ఆచూకీ కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన పోలీసు బృందం కూడ ఆగిపోయింది.

ముదినేపల్లిలో విషాదం

లక్ష్మీభవానీ ఆత్మహత్య సంఘటన ముదినేపల్లిలో తీవ్ర విషాదాన్ని నింపింది. సూసైడ్ నోట్‌లా రాసి ఆమె వెళ్లిపోయినప్పటికీ కుమార్తెపై ఉన్న ప్రేమతో తిరిగి వస్తుందని అందరూ అనుకున్నారు. కొన్ని ఫోన్ సంభాషణల ఆధారంగా లక్ష్మీభవానీ బతికే ఉందనుకున్నారు. ఇంటి నుంచి వెళ్లిన రోజే ఆత్మహత్యకు పాల్పడుతుందని ఎవరూ వూహించలేదు. బుధవారం రాత్రి ఆమె చనిపోయిం దన్న వార్త విన్న ఆమె తల్లి లక్ష్మీ, ఏడేండ్ల కుమార్తె ధన్వి భోరున విలపిస్తుం డటం అందరి హృదయాలను కలసి వేస్తున్నది.

ఇసుక, మట్టి అక్రమ రవాణాను అరికట్టండి

ముసునూరు, ఆగస్టు 15: అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఇసుక, మట్టి అక్రమ రవాణాను అధికారులు అడ్డుకోవాలని మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్‌అప్పారావు కోరారు. డిప్యూటీ తహసీల్దార్ ఎమిలికుమారి, ఆర్ఐ దీపికలకు అక్రమ రవాణాపై గురువారం ఆయన ఫిర్యాదు చేశారు. ప్రతాప్ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణాపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. మండల పార్టీ కన్వీనర్ ఎం.నాగవల్లేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ


జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాని, రాజీ

కైకలూరు, ఆగస్టు 15: లోకుముడి మండల పరిషత్ స్కూల్ విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వీట్లు, చాక్లెట్లను టీడీపీ నాయకుడు బీకేఎం నాని ఆధ్వర్యంలో గురువా రం పంపిణీ చేశారు. తెలుగు యువత నాయ కుడుపూల రామచంద్రరావు, టీడీపీ నాయ కులు పాల్గొన్నారు. మోఖాసాకలవపూడిలో తిపిర్నేని గ్రామీణ వికాస సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకుడు తిపిర్నేని నవకృష్ణ చౌదరి గ్రామంలోని అమరావతి స్తూపం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ గోపాల్ మోఖాసా కలవపూడి సొసైటీ బ్యాంక్ సెక్రటరీ కంచర్ల రాజేష్, ఆర్ఐ హనుమాన్ పాల్గొన్నారు.

బాలిక వివాహాన్ని అడ్డుకున్న పోలీసులు

ముదినేపల్లి, ఆగస్టు 15 : మండలంలోపి గురజ గ్రామంలో ఓ దేవస్థానానికి చెందిన కల్యాణ మండపంలో గురువారం రాత్రి జరుప తలపెట్టిన ఓ బాలిక వివాహాన్ని పోలీసులు అడుకున్నారు. గ్రామానికి చెందిన ఓ యువకుడితో గుడివాడ రూరల్ మండలం సిద్ధాంతం గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలికతో వివాహం చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు సమాచారం అంద డంతో ఎస్ఐ వెంకట కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని వివా హాన్ని నిలిపివేశారు. బాలికకు వివాహం చేయడం చట్ట విరుద్ధమని రెండు కుటుంబాల వారికి ఎస్ఐ కౌన్సెలింగ్ ఇచ్చి, కల్యాణ మండపంలో పోలీసు నిఘా ఏర్పాటు చేశారు.

న్యాయశాఖ ఉద్యోగుల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

ఏలూరు క్రైం, ఆగస్టు 15: ఏలూరు తాలూకా న్యాయశాఖ ఉద్యోగుల సంఘ సమావేశం జిల్లా కోర్టు ఆవరణలో గురువారం నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా డి శ్రీనివాసరావు, అధ్యక్షుడిగా డి శ్రీని వాస్, ఉపాధ్యక్షులుగా పి గుర్వి నాయుడు, కార్యదర్శిగా జి.విజయ్‌బాబు, జాయింట్ సెక్రటరీలుగా పద్మజ, ఎండి రహమ్‌తుల్లా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి భూషణం, ట్రెజరర్‌గా డి.లలితా నాగకుమారి, సభ్యులుగా ఎం నాగసాయికుమార్, హరీష్, రత్నకుమారి, ఎస్ఎల్ భాస్కరరావు, వి.విజయదుర్గ, సీహెచ్‌వీవీ.సుజాత, ఎం మోహనరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వృద్ధులకు చీరల పంపిణీ


వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ విఠలరావు

కైకలూరు, ఆగస్టు 15: వృద్ధులకు దస్తులను పంపిణీ చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు అన్నారు. వింజరం గ్రామంలో సాధన రూరల్ డెవలెప్ మెంట్ సొసైటీ, భైరవ పట్నంకి చెందిన రైల్వే కాంట్రాక్టర్ తోకల కృష్ణ ఆర్థిక సహకారంతో 100 మంది వృద్ధులకు గురువారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ ధర్మరాజుల నాగమణి, ఉపసర్పంచ్ పాముల నిర్మల, సాధన రూరల్ డెవలెప్‌మెంట్ సెక్రటరీ పాముల ఏసుపాదం, తదితరులు పాల్గొన్నారు.

భూ విరాళం

ఆగిరిపల్లి, ఆగస్టు 15: ఆగిరిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 1947 నుంచి 2024 వరకు 77 సంవత్సరాల రికార్డును డిజిటలైజేషన్ కంప్యూటరీకరణ చేసేందుకు అవసరమైన రూ.50 వేలను నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్త ఆగిరిపల్లి వ్యాపారవేత్త మడుపల్లి గోపాలకృష్ణకుమార్, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేదికపై ప్రకటించారు. హైస్కూల్ ప్రిన్సిపాల్ పులి పుష్పలత, దాత మడుపల్లి గోపాల్‌ను అభినందించారు.

విద్య దేశప్రగతికి ప్రతీక


అభినందన తెలియచేస్తున్న హీల్ సభ్యులు

ఆగిరిపల్లి, ఆగస్టు 15: దేశ ప్రగతికి, లౌకిక సౌభ్రాతృత్వమునకు విద్య ఒక్కటే మార్గమని, సుక్కు గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ ముత్తవరపు మాధవిలత అన్నారు. మండలంలోని తోటపల్లిలో గల హీల్ పారడైజ్ ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మీ, ఫెసిలిటీస్ డైరెక్టర్ టి.భాస్కర్, డైరెక్టర్లు మలినేని రంగప్రసాద్, వేవీఎస్ చలపతిరావు, సీఈవో కూరపాటి అజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ బి.సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

తల్లి పేరున ఒక మొక్కనాటండి


ఉపాధి కార్యాలయం వద్ద మొక్క నాటుతున్న ఏపీవో తదితరులు

ముసునూరు, ఆగస్టు 15: ప్రతి ఒక్కరూ తన తల్లి పేరున ఒక మొక్క నాటి సంరక్షించాలని ఏపీవో రోజ్‌లీల అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్లాంట్ ఆఫ్ మదర్ అనే నినాదంతో గురువారం ఉపాధి హామీ కార్యాలయం వద్ద ఏపీవో, మండల కార్యాలయంలో ఎంపీపీ కొండా దుర్గాభవాని తన తల్లిపేరున మొక్కలు నాటారు. పలు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు మొక్కలు నాటారు. ప్రస్తుత కాలుష్య వాతావరణంలో సమతుల్యత ఉండాలంటే మొక్కలను నాటి సంరక్షించాలని, ప్లాంట్ ఆఫ్ మదర్ నినాదాన్ని ముందుకుతీసుకువెళ్లాలని ఎంపీపీ కోరారు. ఈసీ జయప్రసాద్, ఏపీఎం బాబు, టీఏ రవి, ఫీల్డ్‌అసిస్టెంట్లు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్రహం వర్ధంతి

కైకలూరు, ఆగస్టు 15: రాష్ట్ర హోలీ ఆర్మీ ఫెలోషిప్ వ్యవస్థాపకుడు ముద్రబోయిన అబ్రహం వర్ధంతిని మండవల్లిలోని రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు అన్నదానంంం నిర్వహించారు. నిర్వాహకురాలు ఎం.రాణి ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేయండి


నూతన విద్యా కమిటీ చైర్మన్‌లను సత్కరిస్తున్న దృశ్యం

మండవల్లి ఆగస్టు 15 : నూతనంగా ఎన్నికైన చైర్మన్లు, ఉప చైర్మన్లు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కూటమి నాయకులు చాపరాల దుర్గాప్రసాద్, నారగాని నాగేశ్వరరావు కోరారు. భైరవపట్నంలో ఇటీవల మండలంలోని పాఠశాలకు నూతనంగా ఎన్నికైన చైర్మన్లును గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలో సమస్యల పరిష్కారానికి అనుక్షణం కృషి చేస్తూ నిధులను సక్రమంగా వినియోగించాలన్నారు. ఎన్డీఏ నాయకులు సురేష్‌బాబు, ముళ్ళపూడి సత్తిబాబు కూనపురెడ్డి కోటేశ్వరరావు, తలారీ రాజేష్, వీరవల శివయ్య తదితరులు పాల్గొన్నారు.